@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
శనివారం
17 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :106
పేజీలు : 12 వెల : 5/-
PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857



# పిల్లల సోషల్ మీడియా భద్రత

- సోషల్ మీడియా ముప్పు నుంచి పిల్లల రక్షణపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు
- పటిష్ఠమైన నియంత్రణ, వయసు నిర్ధారణ ఉండాలని కోరిన పిటిషనర్లు
- ప్రస్తుత చట్టాలు సరిపోవని, పిల్లలపై తీవ్ర ప్రభావం పడుతోందని పిటిషన్‌లో వెల్లడి
- ఆన్‌లైన్ వేధింపులు, మానసిక ఆరోగ్యంపై పిటిషనర్ల ఆందోళన
- తదుపరి విచారణను డిసెంబర్ 3వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం

# రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం



- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ
- పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ
- 2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య

# అన్ని విధాలుగా సహకారం



- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం
- తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ..
- సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ
- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ - మిగతా 12లో



## కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్షం ఏర్పాటు చేయండి

- కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్
- ఆగస్టు 13న వర్షాకాల సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసి ఇప్పటికే 64 రోజులు గడిచినా, పార్లమెంట్ ఉభయ సభలను ఇంకా వాయిదా వేయలేదు



## ఇది ప్రభుత్వాన్ని మార్చే కుట్ర

- బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్
- అభిజీత్ దీప్కే, నేహా బోరాను కస్టడీలోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు
- విదేశీ శక్తులతో దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారు
- ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజా తీర్పుతో వస్తుందని వ్యాఖ్య



## బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర

- రాహుల్‌పై రాజ్‌నాథ్ సంచలన ఆరోపణలు
- భారత్‌లో బంగ్లాదేశ్ తరహా పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రాజ్‌నాథ్ ఆరోపణ
- ప్రజాస్వామ్యం పేరుతో దేశంలో అరాచకం సృష్టించాలని చూస్తోందని విమర్శ
- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలపై రక్షణ మంత్రి తీవ్ర వ్యాఖ్యలు
- అధికారం కోసమే రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపణ
- ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు

# ఎల్‌నినోతో ఆహార కొరత ముప్పు!

- ప్రతి గింజనూ కాపాడుకోవాలంటున్న నిపుణులు
- రాష్ట్రంలో వరి సాగులో అగ్రస్థానంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉంటుంది
- తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా అక్కడ ఉత్పత్తి తగ్గింది.
- ఎల్‌నినో కారణంగా తగ్గుతున్న బియ్యం ఉత్పత్తి



హైదరాబాద్

మానవ మనుగడకు గాలి, నీరు ఎంత అవసరమో, ఆహారం కూడా అంతే అవసరం. ఎల్?నినో ప్రభావంతో రాష్ట్రంలో ఈ కీలక వనరుకు కొరత ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ప్రధానంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇప్పటికే వర్షపాతం తీవ్రంగా లోపించడం వల్ల లక్షలాది ఎకరాల్లో పంట సాగు తగ్గింది. దీని ఫలితంగా రాష్ట్రంలోనే వరి సాగులో అగ్రస్థానంలో ఉండే ఈ ప్రాంతంలో ఇప్పుడు బియ్యం కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితుల దృష్ట్యా ఆహార ధాన్యాలను వృథా చేయకుండా వాటిని సురక్షితమైన పద్ధతుల్లో నిల్వ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా అక్టోబర్ 16న 'ప్రపంచ ఆహార దినోత్సవం' - మిగతా 12లో



## అయోమయంలో భారత విదేశాంగ అధికారులు

- మోదీ కోరుకుంటే నేనే వివరిస్తా
- అమెరికా మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- రూబియో ముంబయిలో భారత అధికారులతో సమావేశం
- కానున్న నేపథ్యంలో విదేశాంగ శాఖలోనే గందరగోళం నెలకొంది

## సంపాదకీయం

# గిగ్ వర్కలుగా మారుతున్న యూత్

ప్రతి సంవత్సరం కొన్ని లక్షలు మంది డ్రిగీ పట్టాలతో బయటికొస్తున్నారు. ఇందులో కొందరు మాత్రమే మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారు. కానీ ఇలా డిగ్రీ పట్టా చేతితో పట్టుకొని.. సరైన ఉద్యోగ అవకాశాలు దొరక్కా.. ఎంతో మంది పార్ట్‌టైం జాబ్‌గా ఫుడ్ డెలివరీ జాబ్స్‌కు పరిమితమవుతున్నారు. ఇలాంటి వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది.. మరీ ఇది వారి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది. కళాశాల నుంచి డిగ్రీ పట్టాతో ప్రతి ఏడాది కొన్ని లక్షల మంది యువత బయటకు వస్తున్నారు. ఇలా బయటకొచ్చిన ఓ గ్రాడ్యుయేట్ ఓ సాధారణ రెజ్యూమెతో ఉద్యోగాల కోసం వెతుక్కుంటూ.. సరైన జాబ్ దొకకా తర్వాతి అడుగు ఎటు వేయాలో తెలియని అయోమయంలో పడిపోతుననారు. చివరికి అద్దె బైక్‌పై ఫుడ్ డెలివరీ చేస్తూ, రోజూవారీ ఖర్చులు వెళ్లదీసుకుంటూ, ఎప్పటికైనా తాను చదివిన చదువుకు తగిన ఉద్యోగం లభిస్తుందనే ఆశతో ఎదురుచూస్తూ జీవితాన్ని గడిపేస్తున్నారు. మన దేశంలో ఏటా లక్షలాది మంది యువతీ, యువకులు ఎదుర్కొంటున్న ఈ చదువు పూర్తి కావడానికి ? సరైన ఉపాధి దొరకడానికి మధ్య ఉండే ఖాళీ వ్యవస్థలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ పరివర్తన కాలాన్ని అనుకోకుండా వదిలేయకుండా, ఒక పద్ధతి ప్రకారం డిజైన్ చేశారు. ముఖ్యంగా జర్మనీలో అమలవుతున్న డ్యూయల్ అప్రెంటిస్‌షిప్ విధానం ప్రపంచానికే రోల్ మోడల్‌గా నిలుస్తోంది. అక్కడ విద్యార్థులు సగం సమయం తరగతి గదిలో, మిగిలిన సగం వాస్తవ పని ప్రదేశంలో గడుపుతూ వేతనం పొందుతారు. సుమారు 8.3 కోట్ల జనాభా ఉన్న జర్మనీలో దాదాపు 13 లక్షల మంది అప్రెంటిస్‌లుగా ఉన్నారు. అంటే వారి మొత్తం జనాభాలో వీరు 1.5 శాతానికి పైగా ఉంటారు. భారత్‌లోనూ దీనికి సమానంగా నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ ఉంది. కానీ ఇక్కడి గణాంకాలు ఇందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. 140 కోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశంలో, 2024?25 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం కింద నమోదైన అప్రెంటిస్‌ల సంఖ్య కేవలం 9.85 లక్షలు మాత్రమే. అంటే జనాభా నిష్పత్తి ప్రకారం చూస్తే జర్మనీ కంటే ఇది దాదాపు 20 రెట్లు తక్కువ. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. అవకాశాలు లేకపోవడం సమస్య కాదు. అధికారిక నివేదికల ప్రకారం, దేశవ్యాప్తంగా అప్రెంటిస్‌షిప్ పథకం కింద ఏకంగా 70 లక్షలకు పైగా ఖాళీలు భర్తీ కాకుండా మిగిలిపోయాయి. సమస్య ఖాళీల కొరత కాదు, యువత వీటి కోసం దరఖాస్తు చేయకపోవడమే. 2022లో 42.8 లక్షలుగా ఉన్న దరఖాస్తులు, 2025 నాటికి ఏకంగా 4 లక్షలకు పడిపోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. చదువు నుంచి కెరీర్‌కు వారధిగా నిలవాల్సిన లక్షలాది పోస్టులను నిరుద్యోగ యువత ఎందుకు ఎంచుకోవడం లేదు? అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే.. దీని వెనుక బలమైన ఆర్థిక కారణాలు కనిపిస్తున్నాయి. అప్రెంటిస్‌షిప్‌లలో సాధారణంగా నెలకు రూ.10,000 నుంచి రూ.15,000 వరకు మాత్రమే స్టైపెండ్ ఇస్తారు. దీనికోసం వేరే నగరాలకు వెళ్లి అక్కడే ఉండాలి.. పైగా ట్రైనింగ్ తర్వాత ఉద్యోగం వస్తుందన్న గ్యారెంటీ ఉండదు. దీంతో చాలా మంది దీనివైపు మొగ్గుచూపట్లేదని నివేదికలు చెబుతున్నారు. అదే సమయంలో దీనికి భిన్నంగా ఫుడ్ డెలివరీ, క్యాబ్ డ్రైవింగ్, రిటైల్ స్టోర్లలో పని వంటి గిగ్ ఉద్యోగాలు వెంటనే డబ్బును అందిస్తున్నాయి. సొంత ఊరిలోనే ఉంటూ పనిచేసుకునే వెసులుబాటు ఉండటం, దీర్ఘకాలిక ఒప్పందాలు లేకపోవడంతో కుటుంబ అవసరాలు తీర్చుకోవాల్సిన యువత అప్రెంటిస్‌షిప్ కంటే గిగ్ పనులకే మొగ్గు చూపుతున్నారు. గిగ్ వర్క్ తాత్కాలిక ఆదాయానికి, ఉపాధికి మంచి మాధ్యమమే అయినప్పటికీ.. ఇది భవిష్యత్తులో అధిక వేతనాలు, స్థిరమైన కెరీర్‌ను ఇచ్చే సర్టిఫైడ్ నైపుణ్యాలను అందించలేదు. అదే క్రమబద్ధమైన అప్రెంటిస్‌షిప్ అయితే తరగతి గది పాఠాలను పరిశ్రమ అవసరాలకు అనుసంధానించే నైపుణ్యాన్ని ఇస్తుంది. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో శిక్షణ ద్వారా కెరీర్‌ను నిర్మించుకోవడం కంటే, చేతికి వెంటనే డబ్బు తెచ్చిపెట్టే తాత్కాలిక పనుల వైపే భారతీయ యువత అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. యువత తీసుకుంటున్న ఈ నిర్ణయం వారి ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సరైనదే కావొచ్చు. కానీ లక్షలాది ఖాళీలు అందుబాటులో ఉన్నా, ఒక క్రమబద్ధమైన శిక్షణా విధానాన్ని యువత ఎందుకు కాదనుకోవాల్సి వస్తుందన్నదే అసలు ప్రశ్న. వ్యవస్థాగత విధానాలు, స్టైపెండ్ స్థాయిలు, భవిష్యత్ ఉద్యోగ భద్రత వంటి అంశాలలో మార్పులు రానంత వరకు ఈ అంతరం ఇలాగే కొనసాగే ప్రమాదం ఉంది.

# తిరగబడిన సింగరేణి



నల్లబంగారంలో మంటలు రగులుతున్నాయి. ఆగ్రహ శిఖరాలు పగులుతున్నాయి. మాటతప్పిన, మడమతిప్పిన సర్కార్‌పై నిప్పురవ్వలు ఎగురుతున్నాయి. తెలంగాణ జీవనాడి తెగించి పోరుకు సిద్ధమవుతున్నది. బొగ్గును తవ్వితీసే చేతులు పిడికిళ్లు ఎత్తుతున్నాయి. సింగరేణి కార్మికలోకం ఏకవ్యక్తిగా రూపుదాల్చి సవాల్ చేస్తున్నది. సింగరేణి సభలో ప్రతిధ్వనించింది కేటీఆర్ గొంతు కాదు, అశేష కార్మికుల పొలికేక. బహువచనం ఏకవచనమైన నినాదం. సమర సన్నద్ధమైన కార్మికలోకం సమరనాదం. గనుల పొరల్లో నుంచి మార్మోగుతున్న ప్రశ్నలు. ఇందుకు సర్కార్ దగ్గర జవాబులు ఉన్నాయా? తెలంగాణ తల్లి సిరులవేణి సింగరేణిలో అలజడికి బీఆర్‌ఎస్ సభ నిలువుటద్దం పట్టింది. అధికారంలో ఉన్నా లేకున్నా బొగ్గుబాయి గుండెల్లో రెపరెపలాడేది గులాబీ జెండానే అని చాటిచెప్పింది. ఆ అనుబంధం ఈనాటిది కాదు. నాడు తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడినప్పుడు సింగరేణి కేసీఆర్ సైన్యమై కదం తొక్కింది. నేడు కాంగ్రెస్ సర్కార్ మోసాలు, ద్రోహాలతో కలవరపడుతున్న కార్మికులకు 'నేనున్నాను తోడుగా' అని అండగా నిలిచింది బీఆర్‌ఎస్. రెట్టించిన సమరోత్సాహంతో జూలు విదిల్చింది సింగరేణి. సింహమై గర్జించింది సింగరేణి. ఆ గర్జనకు గొంతు కలిపారు కేటీఆర్. సింగరేణి అంటే చిన్నాచితకా కంపెనీ కాదు. భూగర్భంలో ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికితీసే కార్మికుల స్వేద శిఖరం. అలాంటి కార్మికుల సమస్యలను సాధారణ ఉద్యోగుల ఫిర్యాదులుగా పరిగణించలేము. వారి భద్రత, వేతనాలు, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, నివాస వసతులు, కుటుంబాల సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ఉండాలి. కానీ అలా ఎందుకు లేదు? ఎన్నికల ముందు ఇచ్చిన అడ్డగోలు హామీలు ఏమయ్యాయి. అవి హామీలు కావు, అర్రాసు పాటలు. ఇంతకు ఇంత ఇస్తామనే మాటలు. అవి కోటలు దాటినా అడుగు మాత్రం ముందుకు కదల్లేదు. కార్మికుల సొంతింటి కల నిజం చేస్తామన్నారు. ప్రతి కార్మికుడికి 250 గజాల ఇంటి స్థలం, 20 లక్షల వడ్డీలేని రుణం ఇస్తామన్నారు. ఇచ్చారా? కారుణ్య నియామకాలను సరళీకృతం చేస్తామని చెప్పారు. చేశారా? లాభాల్లో మెరుగైన వాటా ఇస్తామన్నారు. ఆచరణలో తగ్గించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలపై గళమెత్తి, అధికారంలోకి వచ్చాక ఆ సమస్యలను అటకెక్కించారు. మోసపోయి గోసపడుతున్న సింగరేణి శ్రామికలోకం తరపున బీఆర్‌ఎస్ సభ ప్రశ్నలను సంధించింది. సమాధానాలున్నాయా కాంగ్రెస్ దగ్గర? కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, సింగరేణి నిర్వహణను మెరుగుపర్చడం మాట దేవుడెరుగు, అసలు అస్తిత్వానికే ఎసరు తెస్తున్నారు. లెక్కలు నొక్కేసి బొగ్గును బొక్కేస్తున్నారు. మూడేండ్లలో పది వేల కోట్ల సంపద హాంఫట్ అయిపోయిందని విపక్షం ఆరోపిస్తున్నది. కాంగ్రెస్ పాలనలో సింగరేణిలో స్కాములు ఎగసిపడుతున్నా బీజేపీ నోరు మెదపదు. అంతా కాటాకుస్తీ. ఈ దొందూదొందే సింగరేణి నల్లవజ్రాలను అంబానీ, అదానీలకు పప్పుబెల్లాల్లా పంచిపెట్టాలని చూస్తున్నది. ఎట్టిపరిస్థితుల్లో ప్రైవేటీకరణ జరుగనివ్వబోమని గొప్పగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ లోపల్లోపల కుట్రలు పన్నుతున్నది. ఆ కుట్రలకు ముసిముసి నవ్వులతో వత్తాసు పలుకుతున్నది బీజేపీ. ఈ దొందూదొందేపై కేటీఆర్ ఎక్కుపెట్టిన విమర్శలపై సమాధానాలు ఉన్నాయా కాంగ్రెస్ దగ్గర? రూ.నాలుగున్నర లక్షల కోట్లు అప్పుచేశామని చెప్తున్న సర్కార్ రూ.60 వేల కోట్లు సింగరేణి బకాయిలు తీర్చలేకపోయింది. కరెంటు ఏమైందంటే బొగ్గు లేదంటున్నారు. బొగ్గు ఏమైందంటే సింగరేణి వైపు వేలెత్తి చూపిస్తున్నారు. బీఆర్‌ఎస్ హయాంలో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి ఓ రికార్డు. 2025–26లో 58 మిలియన్ టన్నులే. రానురాను పెరగాల్సింది తరిగిపోవడం ఏమిటి? చేతగాని, చేవలేని పాలన ఫలితం కాదా ఇది? రామన్న సంధించిన ఈ ప్రశ్నలకు సమాధానాలు ఉన్నాయా కాంగ్రెస్ దగ్గర? సింగరేణి కార్మికుల ఆందోళనలో అత్యంత కీలకమైన అంశం సంస్థ లాభాల్లో వారి వాటా. సంస్థ అభివృద్ధికి కార్మికుల శ్రమే పునాది అయినప్పుడు, ఆర్థిక ఫలితాల్లో వారికి న్యాయమైన వాటా దక్కాలన్న డిమాండ్‌ను కాదనగలమా? కేసీఆర్‌కు ముందు లాభాల్లో వాటా 16 శాతమే. కేసీఆర్ దానిని 32 శాతానికి పెంచారు. ఒక శాతం ఎక్కువే ఇస్తామన్న కాంగ్రెస్ లాభాలు తగ్గించి చూపి బోనస్‌కు కోత పెడుతున్నది. గత ఏడాది రూ.1.95 లక్షలున్న బోనస్ ఈ ఏడాది రూ.1.53 లక్షలకు తగ్గిపోవడమే అందుకు నిదర్శనం. ఈ దోఖాలపై పోరుగడ్డ సింగరేణి నిలదీస్తున్నది. బరిగీసి సర్కార్‌తో కొట్లాడుతామని అంటున్నారు కేటీఆర్. నిలబడే దమ్మున్నదా కాంగ్రెస్ పాలకులకు?

# విశ్వగురుపై రగులుతున్న ఇన్వెస్టర్లు

దేశ జీడీపీ 7.8 శాతం వృద్ధి రేటు సాధించినట్టు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నెల క్రితం ప్రకటించారు. ఈ వృద్ధి రేటుతో దేశమంతా సంబురపడుతున్నదని గర్వంగా చెప్పారు. వాస్తవానికి ప్రపంచంలో మరే దేశం సాధించని విధంగా 7.8 శాతం వృద్ధి రేటు సాధించి ఉంటే స్టాక్‌మార్కెట్ రాకెట్‌లా దూసుకువెళ్లి ఉండేది. కానీ అలా జరుగలేదు. స్టాక్‌మార్కెట్ పాతాళానికి దూసుకెళ్తున్నది. ఈనెల 8వ తేదీన ఒక్కరోజే రూ.10.20 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. వరుసగా ఎనిమిది వారాల పాటు మార్కెట్ మైనస్‌లో ముగియడం 25 ఏండ్ల క్రితం నాటి రికార్డు. ప్రపంచాన్ని కలవరపెట్టిన కరోనా సమయంలో కూడా మార్కెట్ రెండు నెలల్లోపే కోలుకున్నది. కానీ ఇప్పుడు గత రెండేండ్ల నుంచి మార్కెట్ ఎలాంటి లాభాలు ఇవ్వలేదు. ఈ కాలంలో సెన్సెక్స్ 12.12 శాతం మైనస్‌లో ఉన్నది. నిఫ్టీ 11.01 శాతం మైనస్‌లో ఉన్నది. అంటే రూ.లక్ష పెట్టుబడి పెట్టినవారు రెండేండ్ల తర్వాత రూ.12 వేల నష్టంతో ఉన్నట్టు లెక్క. ఈ రెండేండ్ల కాలంలో సెన్సెక్స్ 9,874 పాయింట్లు నష్టపోతే, నిఫ్టీ 2,750 పాయింట్లు కోల్పోయింది. ప్రపంచంలో చివరికి పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ కూడా లాభాల బాటలో ఉండగా మన దేశంలోని స్టాక్ మార్కెట్లు కోలుకోవడం లేదు. ఇజ్రాయెల్ మార్కెట్ లాభాల్లో ఉన్నది. అమెరికా మార్కెట్లు సానుకూలంగానే స్పందిస్తున్నాయి. మన దేశంలో మార్కెట్ పతనానికి ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం కారణమని పాలకులు నమ్మబలుకుతున్నారు. బయటి కారణాలతోపాటు మన సొంత కారణాలు కూడా మార్కెట్‌ను దెబ్బతీస్తున్నాయి. స్వల్పకాలిక ఆదాయం, దీర్ఘకాలిక క్యాపిటల్ గెయిన్ టాక్స్ పెంచడంతో మార్కెట్ నడ్డివిరిచినట్టు అయింది. స్టాక్ మార్కెట్‌లో 13.5 కోట్ల మంది ఇన్వెస్టర్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో 5.9 కోట్ల మంది ఇన్వెస్టర్లు ఉన్నారు.

స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేసే వాళ్లు కొందరు మ్యూచువల్ ఫండ్స్‌లో కూడా పెట్టుబడి పెడుతారు. దేశంలో మొత్తం ఇన్వెస్టర్ల సంఖ్య సుమారు 15 కోట్ల మంది అనుకుంటే.. 28.35 కోట్ల మ్యూచువల్ ఫండ్స్ ఖాతాలు ఉన్నాయి. ఒక వ్యక్తికి ఒకటికి మించి ఖాతాలు ఉండవచ్చు. మధ్యతరగతికి చెందిన వీరంతా గడచిన రెండేండ్ల నుంచి నష్టాల్లోనే కూరుకుపోయారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ఈ మధ్యతరగతే ప్రధాన పాత్ర పోషించారు. స్టాక్ మార్కెట్‌లో రెండేండ్ల నుంచి నష్టాలు చవిచూస్తున్న ఈ వర్గం ఇప్పుడు అసంతృప్తితో రగిలిపోతున్నారు. మధ్యతరగతి వర్గం 15 కోట్ల మంది అంటే ఎన్నికల్లో ఫలితాలు నిర్ణయించే శక్తి ఉన్న వర్గం.

విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు గత రెండేండ్ల నుంచి నిధుల తరలింపును నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. 2025లో రూ.1.66 లక్షల కోట్లు, 2026లో అక్టోబర్ నాటికే రూ.2.92 కోట్లు తరలించారు. ఇంకా రెండు నెలల సమయం ఉన్నది. గత సంవత్సరం కన్నా ఈ సారి రెట్టింపు అమ్మకాలు సాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఈ స్థాయిలో తరలిస్తే నిజానికి స్టాక్ మార్కెట్ పూర్తిగా కుప్పకూలిపోవాలి. హర్షద్ మెహతా సంక్షోభ సమయంలో పడిపోయినట్టు ఇప్పుడు కూడా పడిపోవాలి. మార్కెట్ కొంతవరకు తట్టుకుని నిలబడిందంటే మన యువ ఇన్వెస్టర్లే కారణం. ఐటీతోపాటు వివిధ ఉద్యోగాల్లో ఉన్న యువత భవిష్యత్తు కోసం నెలనెలా సిప్ ద్వారా పెట్టుబడులు పెడుతున్నారు. భవిష్యత్తులో బాగుంటుందనే నమ్మకంతో వారు ఇన్వెస్ట్ చేస్తూ రెండేండ్ల నుంచి నష్టాలు భరిస్తున్నారు. ఇప్పుడు నమ్మకం సన్నగిల్లి వారంతా మార్కెట్ నుంచి తప్పుకొంటే పరిస్థితులు దయనీయంగా మారే అవకాశం ఉన్నది.



2014లో డాలర్‌తో పోలిస్తే ఆ ఏడాది అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఆసియా–పసిఫిక్ టాప్ టెన్ కరెన్సీలో మన రూపాయి మొదటి స్థానంలో నిలిచింది. 2025–26లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 9.9 శాతం పడిపోయి ఆసియా కరెన్సీలో అత్యంత బలహీనమైనదిగా నిలిచింది. శ్రీలంక, నేపాల్, పాకిస్థాన్ కరెన్సీ కన్నా మన కరెన్సీ బలహీనంగా ఉన్నది. బీజేపీ అభిమానులు మోదీని విశ్వగురు అని ఆకాశానికి ఎత్తేస్తున్నారు. రూపాయి పాతాళంలో పడిపోతుంటే ఆ అభిమానులు మాత్రం విశ్వగురు నినాదాన్ని మాత్రం వదలడం లేదు. పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్ కరెన్సీ కన్నా మన కరెన్సీ బలహీనంగా ఉన్నదని ఎవరైనా అంటే..'అయితే పాకిస్థాన్‌కు పో' అని బీజేపీ అభిమానులు సూచిస్తున్నారు. మన రూపాయి కన్నా అఫ్ఘాన్ రూపాయి విలువ ఎక్కువ. మన రూపాయికి అఫ్ఘాన్ 1 రూపాయి 35 పైసలు సమానం. హైదరాబాద్‌లో ఇప్పుడు కిలో బియ్యం ధర రూ.85 ఉన్నది. సరిగ్గా ఆరు నెలల క్రితం వరకు ఈ ధర రూ.50 వరకు ఉండేది. కేవలం ఆరు నెలల్లో 70 శాతం పెరుగడమంటే.. ఇది గతంలో ఎప్పుడూ కనీవినీ ఎరుగనిది. రైతుల ఆదాయం 2022 నాటికి రెట్టింపు చేస్తామని 2016లో మోదీ బరేలిలో జరిగిన రైతు సభలో హామీ ఇచ్చారు. చెప్పిన గడువు దాటి నాలుగేండ్లు అవుతున్నా రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు. కానీ ఆరు నెలల్లోనే బియ్యం ధరలు రెట్టింపు అయ్యాయి. మధ్యతరగతి జీవితాలను సంక్షోభంలోకి నెడుతున్నారు.

ఆహార ధాన్యాలు సంక్షోభాన్ని ఎదుర్కోనున్నాయని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ ఇటీవల ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ హయాంలో గరీబీ హటావో అని నినాదం ఇచ్చినట్టు కేంద్రంలోని బీజేపీ పాలన మధ్యతరగతిని చాలా వేగంగా పేదలుగా మారుస్తున్నది. దేశంలో 80 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారంటూ సబ్సిడీ బియ్యం ఇస్తున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే పేదల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉన్నది. అసంతృప్తితో యువత ఉద్యమిస్తుంటే..నివారించే మార్గాలపై కేంద్ర పాలకులు దృష్టి పెట్టకుండా అణచివేతపైనే దృష్టి సారిస్తున్నారు. ఇకనైనా ఓటు బ్యాంకు రాజకీయాలను పక్కన పెట్టి ముంచుకొస్తున్న ప్రమాదంపై దృష్టి పెట్టకపోతే దేశం తీవ్రంగా నష్టపోతుంది.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ప్రకటన - ఘనంగా సన్మానం





+91 9391036
thotakurajangaiah128@gmail.

EDCHAL-MALKAJGIRI DISTRICT CONGRESS COMMITTE

Gandhi Bhavan Hyderabad - 500001

otakura Vajresh Yadav

resident & Medchal Constituency Incharge

16th October.2026

ORDER

In consultation with Smt. D. Shanthi Kotesh Goud , President, Jawaharnagar Division Congress Committee the proposals for the appointment of Division Committee in Jawaharnagar Division in Medchal Assembly Constituency of Medchal-Malkajgiri District has been approved with immediate effect.

| S.no | Name | Designation |
|---|---|---|
| 1. | Matla Vinay Kumar | Vice President |
| 2. | Gundrathi Krishna Goud | Vice President |
| 3. | Bandapalli Krishna Goud | Vice President |
| 4. | Nayakam Bhaskar | General Secretary |
| 5. | Chinthala Srinivas | General Secretary |
| 6. | Kaitha Raju Yadav | General Secretary |
| 7. | Aerragudla Venkateshwar | General Secretary |
| 8. | Vallakati Shankar | General Secretary |
| 9. | T. Kalesha | Secretary |
| 10. | Onteddu Venkatesh | Secretary |
| 11. | Kammurajula Satyanarayana | Secretary |
| 12. | Thadi Yedukondalu | Secretary |
| 13. | Budhipudi Jhon | Spokesperson |
| 14. | Pasala Kiran kumar | Treasurer |
| 15. | Peram Srinivas | Executive Member |
| 16. | Gundla Nagesh | Executive Member |
| 17. | Bonagiri Anjaneyulu | Executive Member |
| 18. | Rachakonda Laxman | Executive Member |
| 19. | Pallerla Venkatesh | Executive Member |
| 20. | Angadi Balraj | Executive Member |

We sincerely hope and trust you will strengthen the Congress party by striving hard and put in every nerve to build up the organization from gross-root level.

(Thotakura Vajresh Yadav).

ADDRESS: 9-46/2 Prashanth Nagar Colony, Bodeppal Muncipal Corporation, Medipally Mandal, Medchal Malkajgiri District, Telangana, India

**జవహర్ నగర్, అక్టోబర్ 16: (వార్త ప్రతినిధి)**

మేడ్చల్ - మల్కాజిగిరి, జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరింది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని మంగళవారం ఘనంగా ప్రకటించారు.

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఈ నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్, జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యం - వజ్రేష్ యాదవ్**

ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం మరింత పెరిగిందని, దీనిని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయడానికే ప్రతి డివిజన్ లో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

జవహర్ నగర్ డివిజన్ లో గతంలో పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులకు, యువకులకు, మహిళలకు ఈ కమిటీలో సముచిత స్థానం కల్పించడం జరిగిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జవహర్ నగర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా అందరూ పని చేయాలని పిలుపునిచ్చారు.

**సమిష్టిగా పని చేద్దాం - కోటేష్ గౌడ్**

మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ.. నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జవహర్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు ఉందని, గతంలో తాము చేసిన అభివృద్ధి పనులే ఇప్పటికీ ప్రజల్లో ఉన్నాయని, నూతన కమిటీ ప్రజా సమస్యలపై పోరాడి ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు.

పార్టీలోని వర్గ విభేదాలను పక్కన పెట్టి అందరూ సమిష్టిగా, ఐక్యంగా పని చేస్తేనే విజయం సాధించగలమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పల్లె సత్యం వంశరాజ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, బొబ్బిలి మంజుల, మాటల వినయ్, నాయకం భాస్కర్, వీర్ల బుజంగం, మాసాల కిరణ్, గజ్వేల్ శంకర్, విజయరాయ్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# బోడుప్పల్ సర్కిల్ 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి రాజు రెడ్డి నియామకం

**- శుభాకాంక్షలు తెలిపిన బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి**

**బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ 16 (మన మీ వార్త):**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి రాజు రెడ్డి నియమితులయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి రాజు రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ఆయనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు.




ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేలా ముందుండి పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో ముందుకు సాగుతూ, నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు.

రాజు రెడ్డి తన సేవా దృక్పథంతో పార్టీకి మరింత గుర్తింపు తీసుకువస్తూ, భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సింగిరెడ్డి పద్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ రాజు రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పీజేఆర్ ఫౌండేషన్ బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి







**- విజయారెడ్డి ఆహ్వానం మేరకు వేడుకలకు హాజరు.. ఆటపాటలతో సందడి**

**ఉప్పల్, అక్టోబర్ 16 ( మన మీ వార్త):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని సందడి చేశారు. పీజేఆర్ కుమార్తె, ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ విజయారెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయారెడ్డితో పాటు పలువురు మాజీ కార్పొరేటర్లు, మహిళలతో కలిసి బతుకమ్మ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల మధ్య మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, తెలంగాణ జానపద గీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. పూల పండుగైన బతుకమ్మ ద్వారా తెలంగాణ ఆడపడుచుల ఐక్యత, ఆత్మీయత, సాంస్కృతిక వైభవం మరోసారి ప్రతిబింబించాయి.

## రామంతపూర్ చిన్న చెరువు వద్ద ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు**

**రామంతపూర్, అక్టోబర్ 16 ( మన మీ వార్త):**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు రామంతపూర్ చిన్న చెరువు ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గత 33 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ వేడుకల్లో భాగంగా ఈ ఏడాది కూడా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ కుటుంబాల మధ్య అనుబంధాలను బలోపేతం చేసే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రామంతపూర్ చిన్న చెరువు ప్రాంతంలో 33 ఏళ్లుగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సంప్రదాయాలను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని పేర్కొంటూ తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, బీజేపీ నాయకులు బుర్ర రాజేశ్వర్, ముత్తినేని జగదీష్, ఇటికల వెంకటేష్, దర్శనాల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్, బొడ్డుపల్లి ముత్యం, బొడ్డుపల్లి ఆనంద్, నాసు సతీష్, మహిళా నాయకురాళ్లు వల్లపు దీపిక యాదవ్, బండి పద్మ, అంబటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగా గౌడ్, సువర్ణ షిండే, వీణ, కీర్తి, కొండేరు స్రవంతి, శీలం సుధా, విజేత తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు దసరాకు బట్టల పంపిణీ

**(మన మీ వార్త న్యూస్) అక్టోబర్ 16, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**





నిజామాబాద్ నగరంలోని 45వ డివిజన్‌లో దసరా పండుగ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ , ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి వేణు గోపాల్ లు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. శుక్రవారం ఎల్లమ్మ గుట్ట లోని తన నివాసంలో కార్పొరేటర్ సువర్ణ వేణుగోపాల్ దసరా పండుగను పురస్కరించుకుని 45వ డివిజన్ లో మున్సిపల్ కార్మికుల కు, వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైట్ విభాగంలో పనిచేస్తున్న వారికి కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు.. 45 వ డివిజన్ లో బల్ధియా తరుపున పనిచేస్తు ప్రజా ఆరోగ్యంలో కీలక పాత్ర పోశిస్తున్న వారిని గౌరవించుకోవాలని వారికి దసరా కానుకగా బట్టలను పంపిణి చేసినట్లు తెలిపారు. వారికి దేవి నవరాత్రులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరికీ అ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

## సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (16):**





మండల పరిధిలోని చాకరిమెట్ల సమీప అటవీ ప్రాంతంలో కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లకు దేవి శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ నిర్వాహకులు శశికళ, నర్సింహులు ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు పూజలు చేసి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అటవీ ప్రాంతంలో వెలసిన సమ్మక్క సారలమ్మ గద్దెలను భక్తులు దర్శించుకున్నారు.

ప్రతి పౌర్ణమి రోజున సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు శశికళ, నర్సింహులు తెలిపారు. పౌర్ణమి సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేయడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు






**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 16, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దమైన బతుకమ్మ పండుగ వేడుకలను తెలంగాణ ప్రోహిబిషన్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజమాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఎన్ ఫోర్స్ మెంట్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో ఎక్సైజ్ మహిళ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, మహిళలు, యువతులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్, అసిస్టెంట్ కమిషనర్ రాజ్యలక్ష్మిలు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ప్రతిభంభించేలా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ పాటలతో సందడి చేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పటేలా ప్రతి ఏడాది ప్రోహిబిషన్ , ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ అసిత్వానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ఆనందదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అరుణ్ కుమార్, డిపిఓ నంద గోపాల్, తిరుపతి, శ్రీనివాస్ లు, జోన్ కమిటీ సభ్యులు కైలాస్ పవర్, లింబాద్రి, చల్ల బాబు, విజయ్ నంద్, సిడి టు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సునీల్ కంబ్లి, రవి, మహిళ కానిస్టేబుళ్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పారుపల్లి గ్రామంలో డ్రైడే ఫ్రైడే ఆవశ్యకత

**లక్ష్మణ్ చందా,అక్టోబర్ 16 మన మీ వార్త) :**



జాతీయ కీటక జనిత నియంత్రణ కార్యక్రమంలో భాగంగాపారు పల్లి గ్రామంలో డ్రై డే ఆవశ్యకతను ఆరోగ్య సహాయకుడు శివకృష్ణ గౌడ్ తెలుపుతూ ప్రాణాలపై దోమకాటు యొక్క ప్రభావాన్ని తెలిపారు అదేవిధంగా వీధుల్లో రహదారి వెంట కాలువల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్నామని, దో మకాటు వ్యాధుల బారిన పడకుండా ఉండడానికి దోమల నివారణ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు వ్యక్తిగతంగా కుటుంబ పరంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పి రాజు, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో అమ్మవారి అన్నదాన కార్యక్రమం







**– ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**చిలుకా నగర్ అక్టోబర్ 16 ( మన మీ వార్త):**

చిల్కానగర్ ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. అన్నదానం వంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సేవాభావం, మానవత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

అనంతరం గుడి మధుసూదన్ రెడ్డి అమ్మవారి అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయంగా అందించిన రూ. 10,000/- ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆటో ట్రాలీ యూనియన్ సభ్యులకు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ఇటువంటి ఆధ్యాత్మిక, కార్యక్రమాలు మరెన్నో జరగాలని ఆకాంక్షిస్తూ, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆటో ట్రాలీ యూనియన్ సభ్యులకు అభినందనలు. ఈ కార్యక్రమంలో చిలుకనగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు విజయవంతం చేశారు.

# బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న పాదయాత్ర - రవి పటేల్

**– 2028 ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి కావాలంటే లిబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఐక్యంగా పోరాడాలి**

**– టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్**

**భూపాలపల్లి అక్టోబర్ 16 మీ వార్త :**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార పాదయాత్రలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఆర్పీ అధ్యక్షుడు రవి పటేల్ పాల్గొని, తీన్మార్ మల్లన్నతో కలిసి పాదయాత్రలో నడిచారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయ అధికారం సాధించడమే లక్ష్యంగా సాగుతున్న ఈ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని రవి పటేల్ తెలిపారు.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14,500 కిలోమీటర్ల లక్ష్యంతో కొనసాగుతున్న ఈ పాదయాత్ర బీసీల రాజకీయ చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, ప్రతి గడపలో బీసీ రాజ్యాధికారం గురించి చర్చ జరుగుతోందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు తమ రాజకీయ భవిష్యత్తుపై ఆలోచిస్తున్నారని అన్నారు.

2028 ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి లక్ష్యంగా ఐక్య పోరాటం

స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోనూ బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవిని చేపట్టకపోవడం సామాజిక న్యాయంపై పునరాలోచన చేయాల్సిన పరిస్థితిని సూచిస్తోందని రవి పటేల్ అన్నారు. రాజకీయ అధికారంలో అన్ని సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

గతంలో రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వాల్లో అగ్రవర్ణ రాజకీయ ఆధిపత్యం కొనసాగిందని విమర్శిస్తూ, ఇకనైనా బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 2028 ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి లక్ష్యంగా అన్ని అణగారిన వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



తీన్మార్ మల్లన్న తో పాదయాత్రలో పాల్గొన్న రవి పటేల్

**మన ఓటు -- మన రాజ్యాధికారం**

రాష్ట్రంలోని రాజకీయ అధికార పంపిణీపై ప్రజలు చర్చించుకుంటున్నారని, జనాభా ప్రాతిపదికన అన్ని సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని రవి పటేల్ అన్నారు. బీసీలు తమ ఓటు విలువను గుర్తించి, తమ హక్కులు, అభివృద్ధి, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

తీన్మార్ మల్లన్న పాదయాత్రకు ప్రతి గ్రామంలో ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ మద్దతు తెలుపుతున్నారని, ఈ ప్రజా స్పందన బీసీ రాజ్యాధికార ఉద్యమానికి మరింత బలాన్ని ఇస్తోందని తెలిపారు. బీసీలకు విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక గౌరవం, రాజకీయ అధికారం అందాలంటే సంఘటిత పోరాటం అవసరమని పేర్కొన్నారు.

బీసీ రాజ్యాధికారం సాధించే వరకు పోరాటం ఆగదు

రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఐక్యంగా నిలబడి ప్రజాస్వామ్య పద్ధతిలో తమ రాజకీయ హక్కులను సాధించుకోవాలని రవి పటేల్ పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార పాదయాత్ర సామాజిక మార్పునకు, రాజకీయ చైతన్యానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ పాదయాత్రలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పాటు మడెం సంతోష్, మధుకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ డివిజన్ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఏర్పాటు

**– యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తాం.. నూతన కమిటీ సభ్యులు**

**బీరప్పగడ్డ, అక్టోబర్ 16 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా బీరప్పగడ్డ డివిజన్‌కు నూతన యూత్ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేశారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆమోదంతో, బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగం రెడ్డి ప్రతిపాదన మేరకు నూతన కమిటీని నియమించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా మునిగల దుర్గా ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాక శరత్, ప్రధాన కార్యదర్శిగా బన్నక్కి విష్ణుకుమార్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా అలగప్పల్లి అభిలాష్, చింత శివ, ఖలశావళి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ ముజీబ్, జాయింట్ సెక్రటరీలుగా





బుట్టు సందీప్ యాదవ్, పెగియపుతం నిఖిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు. సోషల్ మీడియా కన్వీనర్‌గా నాగంటి చరణ్ తేజ, కార్యవర్గ సభ్యులుగా జోష్వా అంబడిపూడి, చిల్లువేడు సాయి సాత్విక్ నియమితులయ్యారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మునిగల దుర్గా ప్రసాద్‌తో పాటు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగం రెడ్డి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం సూచించే కార్యక్రమాలను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడేది లేదు

**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 16, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

నిజామాబాద్ నగరంలో చేపట్టబోయే అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడేది లేదు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలో 23, 24, 6, 48వ డివిజన్ ల లో రోడ్డు పనులు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇటీవల జరిగిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్ కు రూ.20 లక్షలు కేటాయించారన్నారు. ఈ నిధులతో ప్రతి డివిజన్ అభివృద్ధి పనులు కొనసాగుతుందన్నారు. నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించడం తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే ఖిల్లా రామాలయం అభివృద్ధిలో భాగంగా రోప్ వే కు సంబంధించిన డిపిఆర్ కూడా సిద్ధమవుతుందని చెప్పారు.





ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిజామాబాద్ నియోజకవర్గం లో నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని. గత మూడు సంవత్సరాలుగా సీడీపీ నిధుల కోసం అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు స్రవంతిరెడ్డి, సుమిత్ర కిషోర్, విజయ మల్లేష్ యాదవ్, ప్రసన్న శ్యామల సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర కార్యవర్గంలో చిట్యాల మండల ఉపాధ్యాయులకు చోటు:

**చిట్యాల అక్టోబర్ 16 (మీ వార్త) :**




పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జరిగిన ఎన్నికల్లో చిట్యాల మండల ఉపాధ్యాయులకు చోటు .రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా ఎమ్.ఝాన్సీరాణి (హెచ్ఎం జెడ్పీహెచ్ఎస్ చల్లగరిగ),కె వాసంతి (హెచ్ఎం జెడ్పీహెచ్ఎస్ జడల్ పేట్),కె.శ్రీనివాస్ (జడ్పీహెచ్ఎస్ చిట్యాల),ఎస్.భద్రయ్య (హెచ్ఎం చింతకుంట రామయ్య పల్లి),ఎండీ రహీం పాషా (జడ్పీహెచ్ఎస్ చల్లగరిగ), రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎమ్.విజయసాగర్(ఎంపీపీఎస్ ముచిని పర్తి) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చిట్యాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాస్,సూదం సాంబమూర్తి తెలిపారు.

ఎన్నికయిన రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ..."సంఘ సభ్యుల సంక్షేమం కోసం,సంఘ బలోపేతం కోసం మరింతగా కృషి చేస్తామన్నారు". ఈ ఎన్నికకు సహకరించిన పీఆర్టీయు టీఎస్ జయశంకర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేగూరి సుభాకర్ రెడ్డి,కుసునపు కిరణ్ కుమార్ మరియు రాష్ట్ర సంఘం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సుంకరి బిక్షం గౌడ్,బట్టాపురం మధుసూధన్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంఆర్పీఎస్ కాప్రా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బట్టల పరమేశ్వర్ కు ఘన సన్మానం



**జవహర్ నగర్, అక్టోబర్ 16: (వార్త ప్రతినిధి)**

కాప్రా మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన బట్టల పరమేశ్వర్ ను పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు.

జవహర్ నగర్ లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు పరమేశ్వర్ కు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా బట్టల పరమేశ్వర్ మాట్లాడుతూ.. తనను ఎంఆర్పీఎస్ కాప్రా మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఎంఆర్పీఎస్ అధిష్టానానికి, తనను సన్మానించిన నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగ ఆశయ సాధన కోసం, మాదిగల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని, మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం తన వంతు పోరాటం చేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బూడిద నరేందర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తూటి శ్రీనివాస్, అంబాల విష్ణు, జినుక రఘు, దుర్గేష్, అనిల్, విశాల్, నరేష్, నానీ, ప్రవీణ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలి -- సమాన పనికి సమాన వేతనం కల్పించాలి



**– ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల రిలే దీక్షకు టి.యు.సి.ఐ. రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. రాజన్న సంఘీభావం**

**నిర్మల్ జిల్లా, అక్టోబర్ 16(మన మీ వార్త) :**

రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రిలే దీక్షలు నిర్వహిస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి.యు.సి.ఐ.) రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. రాజన్న సంఘీభావం తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రిలే దీక్షల ను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు పేర్కొన్న సమాన పనికి సమాన వేతనం సూత్రం ప్రకారం సమాన వేతనాలు కల్పించాలని, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఆయన కోరారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం సరికాదని, వారి డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే చర్చలు జరపాలని కోరారు. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల క్రమబద్ధీకరణ వంటి డిమాండ్లను నెరవేర్చే వరకు ఉద్యోగులు ఐక్యంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పోరాటానికి టి.యు.సి.ఐ. పూర్తి సంఘీభావం తెలియజేస్తుందని, కార్మిక ఉద్యోగుల హక్కుల సాధన కోసం తమ సంఘం నిరంతరం అండగా ఉంటుందని కే. రాజన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు కే సాయన్న గణేష్ ఆనంద్ పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ

– ఖానాపురం ఎంపీడీఓ అద్వైత






ఖానాపురం అక్టోబర్ 16(మల్లేష్ మీ వార్త విలేఖరి ) :

తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనందంగా ఉందని ఎంపీడీఓ వి. అద్వైత అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి మహిళ అధికారులు , మహిళా ఉద్యోగులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.మహిళా ఉద్యోగులు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు, ఆటలతో సందడి చేస్తూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యత, సోదరభావం, సామాజిక సమైక్యతను పెంపొందిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో ఎంపీడీఓ వి. అద్వైత, విద్యుత్ శాఖ ఏఈ మంగమ్మ, గృహ నిర్మాణ శాఖ ఏఈ నవీన, ఏపీఎం రామాదేవి, ఏపీఓ సునీత వీవో గ్రూపుల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, మండల స్థాయి అధికారులు, మహిళ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా వేడుకలకు సర్వం సిద్ధం చేయాలి

– భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలి

– జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న





మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

బతుకమ్మ, దసరా ఉత్సవాలను ప్రశాంతంగా, వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేసి, ఉత్సవ ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఉదయం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హసన్‌పర్తి, /భీమారం, వడ్డేపల్లి, బంధం చెరువు, పద్మాక్షి గుట్ట, పరిసరాలు, వరంగల్‌లోని ఉర్ గుట్ట, ప్రాంతాల్లో రంగలీల మైదానం తదితర ప్రధాన బతుకమ్మ, దసరా ఉత్సవ ప్రాంగణాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ పనులు, మౌలిక సదుపాయాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించి, ఉత్సవాలకు వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ సందర్భంగా ఈ నెల 18వ తేదీన, అదేవిదంగా ఈ నెల 20వ తేదీన రంగలీల మైదానంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఉత్సవ ప్రాంగణాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన చోట్ల పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ఉత్సవ ప్రాంతాల్లో ఇంకా ఏవైనా ఇంజనీరింగ్ పనులు, ఎలక్ట్రికల్, పారిశుద్ధ్య పనులు పెండింగ్‌లో ఉంటే వాటిని తక్షణమే పూర్తి చేయాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు .

అనధికార ఫ్లెక్సీలు, బిల్‌బోర్డుల ఏర్పాటుపై చర్యలు వరంగల్ మహానగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా నగరవ్యాప్తంగా అనధికారికంగా బిల్‌బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఇప్పటికే అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బిల్‌బోర్డులను తొలగించడం జరిగిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

పండుగల సందర్భంగా నగరానికి వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు, ప్రధాన రహదారులు, కూడళ్లు, చెరువుల పరిసరాలు, ఉత్సవ ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్యం, సుందరీకరణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలు సంతోషంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు.

ఈ పర్యటనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంజయ్ కుమార్, మాధవీలత, మహేందర్, రవికుమార్‌తో పాటు ఇంజనీరింగ్, పారిశుద్ధ్య, టౌన్ ప్లానింగ్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు అరవ రోజు





మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని భవాని మాతగా అలంకరించడానికి అంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని భవానీ మాత గా అలంకరించి పూజానాధలు నిర్వహించారు. ఎక్కడైతే భోగముందో అక్కడ మోక్షముండదు. ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ భోగముండదు. కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయని శాస్త్రం చెబుతున్నందున అమ్మవారిని భవానిగా అలంకరించడం జరిగినది. ఎందుకంటే అమ్మవారు శంకరుడికి భవాని రూపంలో సమస్త భోగాలనిస్తుందని శాస్త్రం చెబుతోంది. భవాని మాతగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకోవడం వలన సమస్త భోగాలు కలుగుతాయి. ఈ రోజు అమ్మవారికి కాత్యాయని క్రమంలోను మరియు బోధాయనమహర్షిప్రోక్త నవరాత్రి కల్పాన్ని అనుసరించి ధూమ్రహా క్రమంలోను పూజారాధనలు జరిపారు. అట్లాగే ఈ రోజు అమ్మవారికి గంధోత్సవం నిర్వహించారు. "గంధవతీ పృథివీ" అని పృథ్వీ తత్వం గంధానికి ఈ గంధోత్సవాన్ని అమ్మవారికి మనం జరుపడం వలన అమ్మవారి భక్తులకు భూములు, వ్యవసాయక భూములు, గృహాలు, సమస్తమైనభూ సంబంధమైన ఆస్తిపాస్తులు నమకూరుతాయి. భూసంబంధిత చికాకులు తొలిగిపోతాయి. సాయంకాలం సాలభంజిక సేవ నిర్వహించారు. అమ్మవారు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి 18 మెట్లపై ఒక్కొక్క శక్తి అమ్మవారిని ప్రశ్నిస్తుంటే వాటికి అమ్మవారు సమాధానం చెప్తూ ఒకొక్క మెట్టు అధిరోహిస్తూ నమస్తే బ్రహ్మాండాన్ని అధిరోహించింది. ఆ బ్రహ్మండాన్ని అధిరోహించిన ఆ జగన్మాతను దర్శించడం వల్ల సకలైశ్వర్య సంపత్తి, సకల రోగ నివృత్తి రాజద్వారమునందు. రాజ కార్యములందు విజయప్రాప్తి కలుగుతుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు శుక్రవారం కూడా కావడంతో ఉదయం నుండి భక్తులు అమ్మవారి దర్శనమునకు పోటెత్తారు.

ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎం.ఎల్.ఏ శ్రీ దాస్యం వినయభాస్కర్ -రేవతి దంపతులు, శ్రీ కసిరెడ్డి సోమిరెడ్డి కళావతి దంపతులు, శ్రీ మహేశ్వర్ రెడ్డి-గీతా దంపతులు మరియు వేముల రోజ, దంతాల అనీషులు వ్యవహరించారు.

ఈ రోజు అమ్మవారిని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శ్రీ కె. వెంకన్న కుటుంబ సమేతంగా మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎన్.ఈ శ్రీ దుర్గాప్రసాద్ తదితరులు దర్శించుకున్నారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి ప్రసాదములు అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాట్లు మరియు ప్రసాద వితరణలు దేవాలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ధర్మకర్తలు శ్రీ కమటం వేణుగోపాల్ గాధే శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ రమేష్ చంద్ భంగ్, శ్రీ మాడిశెట్టి సతీష్, శ్రీ కారంగుల సురేష్ బాబు తదితరులు పర్యవేక్షించారు.

రేపు ఉదయం దేవాలయంలో నూతనంగా తయారు చేయించినటువంటి రథమును వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు దేవస్థానమునకు స్వాధీన పరుస్తారు. సాయంకాలం దేవాలయంలో రథోత్సవం యధా పూర్వం నిర్వహించబడుతుంది.

రామల సునీత కార్యనిర్వహణాధికారి.

# జనగామ మిషన్ వాత్సల్య కింద జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ లో మొత్తం 12 పోస్టుల భర్తీకి రాత పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ

– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యవేక్షణలో పారదర్శకంగా పరీక్షలు





మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

శుక్రవారం, మిషన్ వాత్సల్య కింద జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ లో మొత్తం 12 పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యవేక్షణలో రాత పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఖాళీగా ఉన్న మొత్తం (12) పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్షకు (229) దరఖాస్తులు రాగా, (154) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. (75) మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

మిషన్ వాత్సల్య కింద జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ లో పోస్టుల వారీగా పరీక్షకు హాజరైన అభ్యర్థుల వివరాలు:

డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ -- (1) పోస్టుకు గాను మొత్తం (20) దరఖాస్తులు రాగా, (13) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఏడుగురు అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఇన్‌స్టిట్యూషనల్ కేర్) -- (1) పోస్టుకు గాను మొత్తం (13) దరఖాస్తులు రాగా, (12) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఒక అభ్యర్థి గైర్హాజరయ్యారు.

ప్రొటెక్షన్ ఆఫీసర్ (నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేర్) -- (1) పోస్టుకు గాను మొత్తం (10) దరఖాస్తులు రాగా, (07) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ముగ్గురు అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ -- (1) పోస్టుకు గాను మొత్తం (06) దరఖాస్తులు రాగా, (06) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.

కౌన్సిలర్ -- (1) పోస్టుకు గాను మొత్తం (03) దరఖాస్తులు రాగా, (03) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.

సోషల్ వర్కర్ -- (2) (ఒక పురుషుడు, ఒక మహిళ) పోస్టుల భర్తీకి సంబంధించి నిర్వహించిన పరీక్షకు (13) దరఖాస్తులు రాగా, (09) మంది పురుష అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. నలుగురు అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మహిళ పోస్టుకు గాను మొత్తం (19) దరఖాస్తులు రాగా, (13) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఆరుగురు అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

అకౌంటెంట్ -- (1) పోస్టుకు గాను మొత్తం (18) దరఖాస్తులు రాగా, (10) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఎనిమిది మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

డేటా అనలిస్ట్ -- (1) పోస్టుకు గాను మొత్తం (33) దరఖాస్తులు రాగా, (22) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. పదకొండు మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

అసిస్టెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ -- (1) పోస్టుకు గాను మొత్తం (37) దరఖాస్తులు రాగా, (26) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. పదకొండు మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

ఔట్‌రీచ్ వర్కర్ -- (2) (ఒక పురుషుడు, ఒక మహిళ) పోస్టుల భర్తీకి సంబంధించి నిర్వహించిన పరీక్షకు (30) దరఖాస్తులు రాగా, (18) మంది పురుష అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. పన్నెండు మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మహిళ పోస్టుకు గాను మొత్తం (27) దరఖాస్తులు రాగా, (15) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. పన్నెండు మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు

రాత పరీక్షకు హాజరైన మిషన్ వాత్సల్య కింద జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ లోని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఇన్‌స్టిట్యూషనల్ కేర్), ప్రొటెక్షన్ ఆఫీసర్ (నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేర్), లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్, కౌన్సిలర్ పోస్టులకు సంబంధించి (41) మంది అభ్యర్థులకు అనంతరం మౌఖిక పరీక్షలు (ఇంటర్వ్యూలు) నిర్వహించారు.

ఇంటర్వ్యూ మండలికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఛైర్మన్‌గా వ్యవహరించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా ఉపాధి అధికారి, డీఎంహెచ్‌ఓ సభ్యులుగా పాల్గొని, అభ్యర్థులను ముఖాముఖి ఇంటర్వ్యూ చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, జిల్లా ఉపాధి అధికారి కుమారస్వామి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌తో వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి చర్యలు

– అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, డీపీఆర్‌లను వివరించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్





మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

**హన్మకొండ, 16 అక్టోబర్ 2026:** రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, సీడీఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవి శుక్రవారం హైద్రాబాద్ నుండి రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద చేపట్టనున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు.

ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్,

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న పాల్గొని మాట్లాడుతూ, గ్రేటర్ వరంగల్ నగరంలో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద ప్రతిపాదించిన అభివృద్ధి పనులు, వాటికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికల వివరాలను వెల్లడించారు.

నగరంలో ఆర్థిక కార్యకలాపాల అభివృద్ధి, రవాణా ఆధారిత పట్టణాభివృద్ధి, ప్రాంతీయ ప్రణాళిక, పట్టణ పునరుద్ధరణ, తాగునీరు, పారిశుద్ధ్యం, నగర ప్రాంతాల పునరాభివృద్ధి వంటి కీలక అంశాలకు సంబంధించిన ప్రతిపాదనలను వివరించారు. నగర భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ అజిత్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవికుమార్, సంజయ్ కుమార్, భీమ్‌రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..

అక్టోబర్ 17,10, 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త :

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించారు.

ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా,నిర్వహణ తీరును,లాగ్ బుక్ ను పరిశీలించారు. కరెంటు సరఫరా పరిస్థితులపై విద్యుత్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట, మాజీ బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.



# ములుగు జిల్లాపూల పండుగొచ్చె.. కలెక్టరేట్ మురిసె!

- రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో పూలవనంగా మారిన కార్యాలయ ప్రాంగణం.
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ.
- మహిళలు శాసించే స్థాయికి ఎదగాలి.
- రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**







తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం నుంచి పుట్టిన విశిష్టమైన పండుగ బతుకమ్మ అని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.
శుక్రవారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు.
అనంతరం మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి మంత్రి బతుకమ్మ ఆడి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్నా మన పూర్వీకుల నుంచి వచ్చిన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.
పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు. పసుపుతో గౌరమ్మను రూపొందించి పూజించడం వంటి ఆచారాల్లో సంప్రదాయంతో పాటు శాస్త్రీయ దృక్పథం కూడా మిళితమై ఉందని పేర్కొన్నారు.
బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ సంప్రదాయబద్ధంగా ఆడాలని సూచించారు. అందరూ కలిసి ఆడిపాడటం వల్ల ఆనందం, పరస్పర ఆత్మీయత పెరుగుతాయన్నారు.
మహిళలు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన, ఆశయమని మంత్రి పేర్కొన్నారు. ఆ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున మహిళా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా, సామాజికంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.
ఉద్యోగులు తమ కుటుంబాలతో సంతోషంగా ఉంటూ, విధి నిర్వహణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.
కష్టపడి పనిచేసి సాధించిన ఫలితం ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తుందన్నారు.
ప్రజల ముఖాల్లో సంతోషం నింపేలా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని, ఐక్యతను నింపుతుందని అన్నారు. తాను మహారాష్ట్రకు చెందినప్పటికీ తెలంగాణకు వచ్చిన తర్వాత ఇక్కడి బతుకమ్మ, దసరా వేడుకల విశిష్టతను తెలుసుకున్నానని తెలిపారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, మహిళలంతా కలిసి పాటలు పాడుతూ ఆడిపాడే దృశ్యం ఎంతో ఆకట్టుకుంటుందన్నారు. మహిళా అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా
ఈ సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మంత్రి సూచించిన విధంగా మరింత అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలందిద్దామని పిలుపునిచ్చారు. అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.
రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో కార్యాలయ ప్రాంగణం పూలవనంగా మారింది. మహిళా ఉద్యోగులు బతుకమ్మ పాటలతో లయబద్ధంగా అడుగులు వేస్తూ ఉత్సాహంగా ఆడిపాడారు. మంత్రి సీతక్క వారితో కలిసి బతుకమ్మ ఆడటంతో సంబరాల్లో మరింత ఉత్సాహం నెలకొంది.
అనంతరం ములుగు మండలానికి చెందిన 25 మంది, మల్లంపల్లి మండలానికి చెందిన ఏడుగురు కలిపి మొత్తం 32 మంది లబ్ధిదారులకు ముప్పై రెండు లక్షల మూడు వేల ఏడు వందల పన్నెండు రూపాయల విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి సీతక్క పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, మహిళా అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

- లైసెన్స్ సర్వేయర్లకు కిట్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



భూముల రీ సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను, లైసెన్స్ సర్వేయర్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లకు,గ్రామ పాలన అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల రీ సర్వే ఒక చారిత్రాత్మక మార్పు అని, భూ సమస్యల పరిష్కారానికి, భూ రికార్డుల ప్రక్షాళనకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.
వరంగల్ జిల్లాలో రీ సర్వే కోసం జిల్లా లోని మొత్తం 70 గ్రామాలను ఎంపిక చేయగా, ఇప్పటివరకు 21 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. వీటిలో 8 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ పూర్తయిందని వివరించారు. మరో ఆరు గ్రామాల్లో 9(2) నోటీసులు జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.
రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.
ఈ బృందాల్లో డిప్యూటీ తహసీల్దార్, లైసెన్స్ సర్వేయర్లు, గ్రామ పరిపాలన అధికారులు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు.
అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా లైసెన్స్ సర్వేయర్లకు కలెక్టర్ మెడికల్ కిట్ తో పాటు,గొడుగు,ప్యాడ్,తదితర 12 రకాల కిట్స్ బ్యాగులను పంపిణీ చేశారు.
సర్వేయర్లు పూర్తి స్థాయిలో కృషి చేస్తూ, నిబంధనల ప్రకారం పారదర్శకంగా రీ సర్వే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, డియార్వో విజయలక్ష్మి,
ఏ డి సర్వే మరియు రికార్డ్స్ అధికారి శ్రీనివాసులు,లీడ్ బ్యాంక్ మేనేజర్ జీవన్, మరియు డిప్యూటి తహసీల్దార్లు, లైసెన్డు సర్వేయర్లు,గ్రామపాలన అధికారులు పాల్గొన్నారు.

# జనగణన- 2027 రెండవ దశ జనాభా గణన శిక్షణ కార్యక్రమం ప్రారంభం







- ఈ నెల 16, 17 తేదీలలో ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు శిక్షణ
- జనగణనలో ప్రతి సమాచారం కీలకం - ఖచ్చితమైన గణాంకాలే సమర్థవంతమైన అభివృద్ధికి పునాది : జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా రెండవ దశ అయిన జనాభా గణన నిర్వహణపై ఛార్జ్ క్లర్కులు మరియు సాంకేతిక సహాయకులకు ఈ నెల 16, 17 తేదీలలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన కీలకమని, సమాచార సేకరణలో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలనీ సూచించారు. సిబ్బంది బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలనీ, క్షేత్రస్థాయిలో సందేహాల నివృత్తికి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను రూపొందిస్తాయని అన్నారు. ప్రజల నుండి సేకరించే ప్రతి సమాచారం ఖచ్చితంగా, నిష్పక్షపాతంగా ఉండేలా చూడాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.
ఈ శిక్షణలో జనాభా గణన ప్రక్రియ, సమాచార నమోదు విధానం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం వంటి అంశాలపై కూలంకషంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్య ప్రణాళిక అధికారి పి. చంద్రకళ గారు మరియు సూపరింటెండెంట్ జష్ట. సతీష్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లావ్యాప్తంగా పలువురు ఎనీమరేటర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## హన్మకొండ అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌తో వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి చర్యలు

- అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, డీపీఆర్‌లను వివరించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

**మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, సీడీఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవి శుక్రవారం హైద్రాబాద్ నుండి రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద చేపట్టనున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న పాల్గొని మాట్లాడుతూ... గ్రేటర్ వరంగల్ నగరంలో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద ప్రతిపాదించిన అభివృద్ధి పనులు, వాటికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికల వివరాలను వెల్లడించారు.
నగరంలో ఆర్థిక కార్యకలాపాల అభివృద్ధి, రవాణా ఆధారిత పట్టణాభివృద్ధి, ప్రాంతీయ ప్రణాళిక, పట్టణ పునరుద్ధరణ, తాగునీరు, పారిశుద్ధ్యం, నగర ప్రాంతాల పునరాభివృద్ధి వంటి కీలక అంశాలకు సంబంధించిన ప్రతిపాదనలను వివరించారు. నగర భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపీఓ అజిత్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవికుమార్, సంజయ్ కుమార్, భీమ్‌రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు కొండా సురేఖ

**మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



వరంగల్‌లోని కాశిబుగ్గలో శ్రీ దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గాభవాని యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శృంగేరి శంకర మఠం వరంగల్ యందు శ్రీ శారదా శరన్నవరాత్రి ఉత్సవములో పాల్గొన్న మాజీ మంత్రి కొండ సురేఖ

**మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



శుక్రవారం షష్టి సందర్భంగా శంకరమఠం వారి ఆహ్వానం మేరకు 6 వరోజున విశేష పూజ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మాజీ మంత్రివర్యులు వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు కొండా సురేఖ మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు సంగమేశ్వర జోషి గారు స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొండా సురేఖ గారి చేత నిర్వహించడం జరిగింది.... ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల్ నవీన్ రాజు గారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ గారు స్థానిక 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ గారు.. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలపిట్టల ప్రాముఖ్యత, సంరక్షణపై అటవీ అధికారుల అవగాహన

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (16):**



దసరా పండుగ సందర్భంగా పాలపిట్టల ప్రాముఖ్యత, వాటి సంరక్షణపై అటవీ శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. నర్సాపూర్ అటవీ రేంజ్ అధికారి దివ్య ఆదేశాల మేరకు శుక్రవారం శివ్వంపేట,పిల్లుట్ల, లింగోజిగూడ,నర్సాపూర్ మండలంలోని నారాయణపూర్ గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ సెక్షన్ అధికారి శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ పాలపిట్టలను పట్టడం, విక్రయించడం,తమ వద్ద ఉంచుకోవడం,బంధించడం వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972 ప్రకారం నేరమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దసరా పండుగ సమయంలో పాలపిట్టలను దర్శించుకోవాలనే సంప్రదాయం పేరుతో వాటికి హాని కలిగించరాదని,పక్షుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. పాలపిట్టలు ప్రకృతిలో కీలక పాత్ర పోషిస్తాయని,వాటి ఆవాసాలను కాపాడుతూ వన్యప్రాణుల పట్ల ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు కోరారు. పక్షులను స్వేచ్ఛగా జీవించనివ్వాలని,వాటిని పట్టడం లేదా బంధించడం వంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట,పిల్లుట్ల తదితర గ్రామాల సర్పంచులు, గ్రామస్థులు,అటవీ సెక్షన్ అధికారి శ్రీధర్ కుమార్, బీట్ అధికారులు హరిత, కుమార్,రమ్య,శిరీషతో పాటు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- పూలను పూజించే సంస్కృతి కేవలం తెలంగాణలోనే ఉంది.
- తెలంగాణ ప్రభుత్వంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం.
- శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,

మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :





శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి గుగులోతు, అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాథమిక కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు, ప్రతి పథకం మహిళల పేరు మీదనే నిర్వహిస్తుందని, తద్వారా ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉంటున్నారని తెలిపారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుందని పూలను పూజించే సంస్కృతి కేవలం ఇక్కడ మాత్రమే ఉందని ఆయన అన్నారు, ఆడవారిని గౌరవించిన చోట అందరూ సుఖ సంతోషాలతో ఉంటారని ప్రతి ఒక్కరికి బతుకమ్మ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు ఎమ్మెల్యే దంపతులు నృత్యాలు చేశారు, ఈ కార్యక్రమంలో అత్యుత్తమ బతుకమ్మలు చేసిన శాఖల వారికి బహుమతులు ప్రధానం చేశారు, మొదటి బహుమతి రెవెన్యూ శాఖ, రెండవ బహుమతి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మూడో బహుమతి డిఆర్డిఓ, నాలుగో బహుమతి మెప్మా, ఐదవ బహుమతి టీజీవో, టీఎన్జీవో లకు ప్రధానం చేశారు, అంతకుముందు కలెక్టర్ కార్యాలయంలోనీ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అని విభాగాల మహిళా ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫుడ్ కోర్టు ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న అమీన్పూర్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి. మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్





పటాన్‌చేరు, అక్టోబర్ 16 (మీ వార్త ప్రతినిధి):
అమీన్‌పూర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని బీరంగూడ--కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారిపై, రాఘవేంద్ర కాలనీ కమాన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్టు ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మారెడ్డి బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఫుడ్ కోర్టు ప్రారంభోత్సవానికి అమీన్‌పూర్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు నూతన ఫుడ్ కోర్టును ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఫుడ్ కోర్టు ఏర్పాటులో బ్రహ్మారెడ్డి బృందానికి చెందిన జనార్దన్ రెడ్డి, నిర్వాహక బృందం ప్రెసిడెంట్ మల్లేష్, జనరల్ సెక్రటరీ గోపి తదితరులు కీలక పాత్ర పోషించారు. ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులు నిర్వాహకులను అభినందిస్తూ, ప్రజలకు నాణ్యమైన ఆహార సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రముఖులు, ఫుడ్ కోర్టు నిర్వాహక బృందం సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. స్థానికంగా నూతన వ్యాపార కేంద్రం అందుబాటులోకి రావడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

## పరకాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించిన

- మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్

17,10, 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త :





పరకాల పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకునే సద్దుల బతుకమ్మ మరియు దసరా ఉత్సవాల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి మరియు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాలకు పెద్దలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ . ఇట్టి అఖిలపక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ , ఆర్డిఓ వెంకన్న ,ఏసిపి సతీష్ బాబు ,పరకాల జ× ప్రవీణ్ కుమార్ ,కుంకుమేశ్వరా స్వామి దేవాలయ పురోహితులు సంపత్ శర్మ గారు మరియు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాల పెద్దలు,పరకాల ప్రాంతం ప్రజలు పాల్గొన్నారు

## 'జన నాయకుడు' పెద్ది పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్

- తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను స్మరించుకున్న నేతలు

నర్సంపేట, అక్టోబర్ 16(మల్లేష్ మీ వార్త ప్రతినిధి) :
నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి జీవిత చరిత్ర 'జన నాయకుడు' పుస్తకాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆవిష్కరించారు. అనంతరం పుస్తకాన్ని పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్నకు అందజేశారు.

ప్రముఖ సామాజిక రచయిత, యువ సాహిత్య రత్న కడియాల సురేష్ కుమార్ ఈ పుస్తకాన్ని రచించారు. ఇందులో పెద్ది సుదర్శన్ రెడ్డి బాల్యం, విద్యాభ్యాసం, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్ర, రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవ వంటి అంశాలను వివరంగా పొందుపరిచారు.

2001లో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన కృషితో పాటు, నల్లబెల్లి జడ్పీటీసీగా, వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, పౌరసరఫరాల సంస్థ చైర్మన్‌గా, 2018--2023 మధ్య నర్సంపేట ఎమ్మెల్యేగా ఆయన అందించిన సేవలను ఈ పుస్తకంలో వివరించారు. ఈ



సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడని, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన నాయకుడని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నల్లబెల్లి మండల నాయకులు, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సర్పంచ్ మూర్తి, మనోహర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పుస్తక రచయిత కడియాల సురేష్ కుమార్‌ను ఈ సందర్భంగా నాయకులు అభినందించారు.

## జీడబ్ల్యూఎంసీ ప్రాంగణంలో అంబరాన్నంటిన వేడుకలు

- పూల సోయగాలతో.. సాంస్కృతిక వైభవంతో బతుకమ్మ సంబరాలు
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ
- కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్,కమిషనర్ వెంకన్న

మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు శుక్రవారం సాయంత్రం సంస్థ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా జరిగిన ఈ వేడుకల్లో కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, హన్మకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న దంపతులు, మహిళా ఉద్యోగులు, ఇతర సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లతో లయబద్ధంగా నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. పూల సోయగాలు, జానపద గీతాలు,





మహిళల ఆటపాటలతో జీడబ్ల్యూఎంసీ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

ఈ సందర్భంగా కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే పూలను పూజిస్తూ, ప్రకృతితో మానవ జీవితానికి ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని తెలిపారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, మహిళల ఆత్మగౌరవం, ఐక్యత, కుటుంబ అనుబంధాలు, సామాజిక సమైక్యతకు ప్రతిబింబమని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడటంతోపాటు మహిళల్లో ఐక్యతా భావాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో ప్రజలు బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకునేలా జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లకు ప్రాధాన్యమిస్తున్నట్లు కమిషనర్ వెంకన్న తెలిపారు. నగర పరిశుభ్రత, రవాణా, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ మహిళా ఉద్యోగులు, సిబ్బంది, ఇతర మహిళలు పాల్గొన్నారు.

## 39వ సారి రక్తదానం చేసిన స్విమ్మర్ రాజు

- తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం..
- ఐదు రాష్ట్రాల్లో లక్ష మందికి పైగా రక్తదానంపై అవగాహన

హనుమకొండ, అక్టోబర్ 16,(మల్లేష్ మీ వార్త ప్రతినిధి ) :
రక్తదానం ప్రాణదానంతో సమానమని చాటుతూ వరంగల్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) 39వ సారి రక్తదానం చేశారు. భారత క్షిపణి పితామహుడు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని, అక్టోబర్ 15, 2026న గురువారం యువ నేతాజీ ఫౌండేషన్, వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండలోని సుబేదారిలో ఉన్న రెడ్‌క్రాస్ భవన్‌లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో ఆయన రక్తదానం చేశారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి చెందిన కన్నె రాజు.. కన్నె కుమారస్వామి, రామనీల దంపతుల పెద్ద కుమారుడు. రక్తదానంపై ప్రజల్లో చైతన్యం కల్పించాలనే సంకల్పంతో 2005 ఆగస్టు 28న తొలిసారి రక్తదానం చేసిన ఆయన, గత 21 సంవత్సరాలుగా నిరంతరాయంగా రక్తదాన సేవలను కొనసాగిస్తున్నారు.

**ఐదు రాష్ట్రాల్లో లక్ష మందికి పైగా అవగాహన**

రక్తదానంపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల్లో ఇప్పటివరకు లక్ష మందికి పైగా అవగాహన కల్పించినట్లు కన్నె రాజు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం అందించేందుకు ఇప్పటివరకు 87 రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రక్తదాతల సహకారంతో 18,912 మందికి ఉచితంగా రక్తాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారు.

కోవిడ్-19 మహమ్మారి సమయంలోనూ ప్లాస్మాదానంపై అవగాహన కల్పించి, కరోనా బారిన పడిన 235 మందికి ఉచితంగా ప్లాస్మా అందించేందుకు కృషి చేశారు. అదేవిధంగా అవయవదానంపై మూడు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.




**ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి**

రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని కన్నె రాజు పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతమైన అర్హత కలిగిన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానంపై అపోహలను వీడి, ప్రాణాలను కాపాడే ఈ మహత్తర సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

39వ సారి రక్తదానం చేసిన కన్నె రాజును ఆయన గురువులు, వరంగల్ పోలీసు ఉన్నతాధికారులు, రాగంపేట గ్రామ ప్రజలు, మిత్రులు, యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు.

తన రక్తదాన సేవా కార్యక్రమాలకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్న కుటుంబ సభ్యులకు, వరంగల్ పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులకు, గురువులకు, రక్తదాతలకు, యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యులకు కన్నె రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ఓటరు నమోదు కార్యక్రమం

- నర్సంపేట ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు
- ఖానాపురం పీఏసీఎస్ చైర్మన్ వల్లే శ్రీనివాస్ యాదవ్

ఖానాపురం అక్టోబర్ 16(మల్లేష్ మీ వార్త విలేఖరి) :
వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఖానాపురం మండలం ధర్మారావుపేటలో నర్సంపేట ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఖానాపురం పీఏసీఎస్ చైర్మన్ వల్లే శ్రీనివాస్ యాదవ్ పట్టభద్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మాట్లాడుతూ, గతంలో ఓటు వేసిన పట్టభద్రులతో పాటు కొత్తగా అర్హత సాధించిన పట్టభద్రులు సైతం ప్రతి ఒక్కరూ ఫారం-18 నింపి ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ పరిధిలోని ప్రతి పట్టభద్రుడిని వ్యక్తిగతంగా కలిసి ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించి, దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.



ఖానాపురం పీఏసీఎస్ చైర్మన్ వల్లే శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామాల్లో అందుబాటులో లేని పట్టభద్రులు తమ వివరాలను కాంగ్రెస్ పార్టీ నియమించిన ఎన్నికల కోఆర్డినేటర్లకు అందించాలని తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఖానాపురం మండలంలోని అన్ని గ్రామాలకు ఎన్నికల కోఆర్డినేటర్లను నియమించామని, పట్టభద్రులు తమకు అవసరమైన పత్రాలను మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి కోడి మల్లేష్ యాదవ్‌తో పాటు సంబంధిత కోఆర్డినేటర్లకు అందజేస్తే, వారి ద్వారా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓటరు నమోదు ప్రక్రియకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల కోఆర్డినేటర్ కోడి మల్లేష్ యాదవ్, బుధరావుపేట సర్పంచ్ పెసరు రాణి--గోవర్ధన్ రెడ్డి, టీజీ యూత్ జాయింట్ సెక్రటరీ ఎల్లాగౌడ్, మాజీ ఎంపీటీసీ బిక్కి మురళి, రజనీకాంత్, ధర్మారావుపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు ముధురు కుమారస్వామి, యూత్ అధ్యక్షుడు నవీన్, కార్యదర్శి లెంకలపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నిరోధక ఔషధాలపై పరిశోధన
# ఫార్మసీలో ఇరాటి ఉదయ శ్రీకి పీహెచ్‌డీ పట్టా

- అనురాగ్ యూనివర్సిటీలో డాక్టరేట్ ప్రదానం
- నూతన జీవసక్రియాత్మక రసాయన సమ్మేళనాలపై పరిశోధన
- డాక్టర్ గంగారపు కిరణ్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి

వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 మీ వార్త :

**వనపర్తి జిల్లా న్యూస్ :** క్యాన్సర్ నిరోధక ఔషధాల అభివృద్ధికి దోహదపడే నూతన రసాయన సమ్మేళనాలపై పరిశోధన చేసిన వనపర్తిలోని కేడీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఫార్మసీ లెక్చరర్ ఇరాటి ఉదయ శ్రీ ఫార్మసీలో పీహెచ్‌డీ పట్టా పొందారు. అనురాగ్ యూనివర్సిటీ ఆమెకు డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.

**కొత్త ఔషధాల అభివృద్ధే లక్ష్యంగా పరిశోధన**

డిజైనవ్ , సైన్తేసిస్ ఆఫ్ న్యూ బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఆఎస్ పోతేంటిల్ లీడ్స్ ఫర్ ది డెవలప్మెంట్ ఆఫ్ ఆంటీక్యాన్సర్ ఏజెంట్స్ " అనే అంశంపై ఆమె పరిశోధన చేపట్టారు. డాక్టర్ గంగారపు కిరణ్ పర్యవేక్షణలో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఇందులో భాగంగా క్యాన్సర్ నిరోధక ఔషధాల అభివృద్ధికి ఉపయోగపడే నూతన జీవసక్రియాత్మక రసాయన సమ్మేళనాలను రూపొందించి, వాటి సామర్థ్యాన్ని అధ్యయనం చేశారు.



**విశ్వవిద్యాలయ ప్రముఖుల అభినందనలు**

పీహెచ్‌డీ పట్టా పొందిన ఇరాటి ఉదయ శ్రీని అనురాగ్ యూనివర్సిటీ చాన్సలర్ యు.బి. దేశాయ్, ఉపకులపతి ఆర్చనా మంత్రి, పరీక్షల విభాగం డీన్ డాక్టర్ ఈ. ముత్తా రెడ్డి, పరిశోధన, అభివృద్ధి విభాగం డీన్ డాక్టర్ సతీష్ కుమన్నన్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ సికిందర్ బాబా అభినందించారు.
అలాగే ఫార్మసీ కళాశాల డీన్ డాక్టర్ వసుధ బక్షి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.ఎస్. కుమార్, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

**మరిన్ని పరిశోధనలు చేయాలని ఆకాంక్ష**

ఫార్మసీ రంగంలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ, క్యాన్సర్ నిరోధక ఔషధాల అభివృద్ధికి సంబంధించిన పరిశోధనను పూర్తి చేసి డాక్టరేట్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని పరిశోధనలు చేసి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు...

# నర్సంపేటలో గులాబీ జెండా ఎగరడం ఖాయం : కేటీఆర్

- పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

నర్సంపేట, అక్టోబర్ 16(మల్లేష్ మీ వార్త ప్రతినిధి) :






నర్సంపేట నియోజకవర్గంలో మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సంపేట నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి చేయాలనుకున్న అభివృద్ధి పనులను దగ్గరుండి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో ఉన్న తెలంగాణ భవన్‌లో కేటీఆర్ అధ్యక్షతన నర్సంపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమకారుడు, ఓరుగల్లు ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి కేటీఆర్ నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు ఆపద వచ్చినా పెద్ది స్వప్నతో పాటు జిల్లా, రాష్ట్ర నాయకత్వం అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ నాయకుడు మరణించినప్పుడు ఆయన కుటుంబానికి అండగా నిలిచి, వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు.
రాబోయే రెండేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని, నర్సంపేటలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.
పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయం కూడా కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడమేనని కేటీఆర్ పేర్కొన్నారు. నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రికి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెట్టే అంశాన్ని ప్రస్తావించారు.
నర్సంపేట నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా కలిసి పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా పోలీస్ కేంద్ర కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

- మహిళా పోలీసులతో కలిసి ఆడిపాడిన జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి ఐపీఎస్
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ
- రంగురంగుల పూలతో బతుకమ్మల అలంకరణ
- కోలాటాలు, పాటలతో పోలీస్ కార్యాలయంలో పండుగ సందడి
- పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ శుభాకాంక్షలు

వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 మీ వార్త :



వనపర్తి టౌన్ న్యూస్ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను వనపర్తి జిల్లా పోలీస్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి ఐపీఎస్ ఈ వేడుకల్లో పాల్గొని మహిళా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. పూల పండుగ వేడుకలతో పోలీస్ కార్యాలయ ప్రాంగణం సందడిగా మారింది.

**రంగురంగుల పూలతో బతుకమ్మల అలంకరణ...**

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మను మహిళా పోలీసు సిబ్బంది వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చారు. వేపకాయల ఆకారంలో బతుకమ్మలను అలంకరిస్తూ, గునుగు పూలు, తంగేడు పూలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. సంప్రదాయబద్ధంగా గౌరమ్మను ప్రతిష్ఠించి, పూల పరిమళాల నడుమ బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

**పాటలు, కోలాటాలతో ఉత్సాహంగా వేడుకలు...**

సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ, కోలాటాలు ఆడుతూ మహిళా పోలీసు సిబ్బంది ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. "చిత్తు చిత్తుల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ" వంటి పాటలతో ప్రాంగణం మార్మోగింది. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. జిల్లా ఎస్పీ సైతం మహిళా పోలీసులతో కలిసి ఆడిపాడి వారిలో ఉత్సాహాన్ని నింపారు.



**తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక ఎస్పీ...**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ, బోనాలు, సమ్మక్క--సారలమ్మ జాతరలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వారసత్వానికి అద్దం పడతాయని పేర్కొన్నారు.
తరతరాలుగా వస్తున్న పండుగలను ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవడం మన సంప్రదాయాల గొప్పతనాన్ని చాటుతుందని తెలిపారు.

**ఐకమత్యం, ఆత్మీయతకు ప్రతీక పండుగలు...**

పండుగలు కుటుంబ సభ్యుల మధ్యనే కాకుండా, సహోద్యోగుల మధ్య కూడా ప్రేమాభిమానాలు, ఐకమత్యం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిరంతరం బాధ్యతలు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తెలిపారు.

**పోలీసు కుటుంబాలకు ఎస్పీ శుభాకాంక్షలు...**

వనపర్తి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులందరికీ జిల్లా ఎస్పీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని ఆకాంక్షించారు. పోలీసు వృత్తిని ప్రేమిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

**పోలీసు అధికారులు, సిబ్బంది హాజరు...**

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ వీరారెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ, డీఎస్పీ గిరిబాబు, సీఐలు ఓడీ రమేష్, రత్నం, ఆర్ఐలు అప్పలనాయుడు, శ్రీనివాస కుమార్‌తో పాటు ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మీ అందరికీ నా విజ్ఞప్తి: దేశ ప్రధాని నరేంద్ర మోడీ.

మన మీ వార్త అక్టోబర్ 16 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

దయచేసి ఈ సందేశాన్ని పూర్తిగా చదివి, మీ స్నేహితులకు, వివిధ గ్రూపులకు, పరిచయస్తులకు, బంధువులకు పంపించండి.
ప్రతి ఒక్కరూ కనీసం 1,000 మందికి ఈ సందేశాన్ని చేరవేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలి.
మీ ప్రయత్నం వల్ల ఏర్పడే గొలుసుకట్టు ప్రభావం (ణశీఎఱఅశీ జుటటవష్) ద్వారా ఈ సందేశం ఒక వారంలో 10 కోట్ల మందికి, మూడు వారాల్లో 100 కోట్ల మందికి చేరుకునే అవకాశం ఉంది.






భారతదేశం విఫలం కావాలని ఎవరు కోరుకుంటున్నారు?
భారతదేశం విఫలం కావాలని అమెరికా కోరుకుంటోంది.
భారతదేశం విఫలం కావాలని కెనడా/ఖలిస్తానీలు కోరుకుంటున్నారు.
భారతదేశం విఫలం కావాలని ఐరోపా దేశాలు కోరుకుంటున్నాయి.
బ్రిటన్, టర్కీ వంటి దేశాలు కూడా భారతదేశం విఫలం కావాలని కోరుకుంటున్నాయి.
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓడిపోవాలని పాకిస్తాన్ కోరుకుంటోంది.
బీజేపీ ఓడిపోవాలని చైనా కోరుకుంటోంది.
బీజేపీ ఓడిపోవాలని ఆయుధ వ్యాపార మాఫియా కోరుకుంటోంది.
బీజేపీ ఓడిపోవాలని ఔషధ మాఫియా కోరుకుంటోంది.
బీజేపీ ఓడిపోవాలని కఠినవాద ఇస్లామిక్ సంస్థలు కోరుకుంటున్నాయి.
బీజేపీ ఓడిపోవాలని దేశ వ్యతిరేక శక్తులు కోరుకుంటున్నాయి.
బీజేపీ ఓడిపోవాలని మత ప్రచారకులు (మిషనరీలు) కోరుకుంటున్నారు.
బీజేపీ ఓడిపోవాలని వామపక్షవాదులు కోరుకుంటున్నారు.
బీజేపీ ఓడిపోవాలని కొన్ని ముస్లిం సంస్థలు కోరుకుంటున్నాయి.
విదేశీ శక్తులు భారతదేశం బలహీనపడాలని ఎందుకు కోరుకుంటున్నాయి?
భారతదేశం రక్షణ రంగంలో, ఆయుధాల తయారీలో వేగంగా అభివృద్ధి చెందుతోంది.
రక్షణ రంగంలో భారతదేశం స్వయం సమృద్ధి సాధించడం విదేశీ శక్తులకు ఇష్టం లేదు.
భారతదేశం బలమైన రక్షణ శక్తిగా ఎదగకూడదని అవి భావిస్తున్నాయి.
తమ ప్రభావానికి లోబడి, తాము నియంత్రించగలిగే ప్రభుత్వం కేంద్రంలో ఉండాలని ఆ శక్తులు కోరుకుంటున్నాయి.
భారతీయ ప్రతిపక్షాలు బీజేపీ ఓడిపోవాలని ఎందుకు కోరుకుంటున్నాయి?
ఈ సందేశం ప్రకారం, బీజేపీ ప్రభుత్వం కింది అంశాల్లో విజయాలు సాధించిందనే కారణంతో ప్రతిపక్షాలు ఆ పార్టీ ఓటమిని కోరుకుంటున్నాయి.
అయోధ్యలో రామమందిర నిర్మాణం.
పౌరసత్వ సవరణ చట్టం (జూూ), జాతీయ పౌర పట్టిక (చీ=జ) అమలు.
నూతన జాతీయ విద్యా విధానం.
ఆర్టికల్ 370 రద్దు.
రక్షణ రంగాన్ని బలోపేతం చేయడం.
స్వచ్ఛంద సంస్థల (చీ+ూ) కార్యకలాపాల నియంత్రణ.
నక్సలిజాన్ని అరికట్టడం.
మత ప్రచార సంస్థల కార్యకలాపాలను నియంత్రించడం.
గతంలో పాత్రికేయులకు అందించిన ఉచిత సౌకర్యాలు, ప్రత్యేక ప్రయోజనాలను నిలిపివేయడం.
నకిలీ పాన్, ఆధార్ కార్డుల ద్వారా రాజకీయ నాయకులు, అధికారులకు నిధులు మళ్లించడాన్ని అరికట్టడం.
భారతదేశాన్ని ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం.
కోవిడ్-19 వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం.
కాశీ విశ్వనాథ కారిడార్ నిర్మాణం.
అంతరిక్ష పరిశోధన రంగంలో విజయాలు.
వలస పాలనకు సంబంధించిన చిహ్నాలను తొలగించడం.
మౌలిక సదుపాయాల అభివృద్ధి.
ఐఐటీల సంఖ్యను పెంచడం.
ఎయిమ్స్ (ూ××మీూ) వైద్య సంస్థల సంఖ్యను పెంచడం.
కేంద్ర మంత్రుల స్థాయిలో అవినీతి లేకుండా చేయడం.
వస్తు సేవల పన్ను (+ూ) అమలు.
పెద్ద నోట్ల రద్దు (ణవఎశీఅవ్‌ఱఓ్‌ఱశీఅ).
బాంబు పేలుళ్లు లేకుండా చేయడం.
కాశ్మీర్‌లో శాంతిని నెలకొల్పడం.
మొబైల్ ఫోన్ల తయారీలో ప్రపంచంలో రెండవ స్థానానికి చేరుకోవడం.
రైల్వేలలో 100 శాతం విద్యుదీకరణ.
రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల తొలగింపు.
వందే భారత్ రైళ్ల ప్రవేశపెట్టడం.
ఒక్క తూటా కూడా పేల్చకుండా పాకిస్తాన్‌కు నష్టం కలిగించడం.
చైనాను కట్టడి చేయడం.
ప్రతి ఇంటికీ తాగునీరు అందించడం.
ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడం.
వృద్ధుల కోసం చార్‌ధామ్ యాత్ర.
అంతేకాకుండా...
బీజేపీ దేశాన్ని ఎవరికీ తాకట్టు పెట్టదు.
బీజేపీ చైనాతో ఎలాంటి రహస్య ఒప్పందాలు చేసుకోదు.
పాకిస్తాన్ విషయంలో బీజేపీ మెతక వైఖరిని అవలంబించదు.
బీజేపీని మరోసారి గెలిపించేందుకు మనమందరం ఐక్యమవుదాం!
2024 -- బీజేపీ
2029 -- బీజేపీ మాత్రమే
2034 -- బీజేపీ
ఆ తర్వాత కూడా బీజేపీయే...
మీ చుట్టూ ఉన్న కనీసం 11 మందికి బీజేపీ గురించి వివరించి, ఆ పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రోత్సహించండి.
అప్పుడు---
మన పిల్లల భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది.
మనం మెరుగైన జీవితాన్ని గడపగలుగుతాం.
మన తర్వాతి తరానికి సురక్షితమైన సమాజాన్ని, భద్రమైన జీవితాన్ని, ఉజ్వల భవిష్యత్తును అందించగలుగుతాం.
దయచేసి ఈ సందేశంలోని విషయాన్ని అర్థం చేసుకొని, 11 వేర్వేరు గ్రూపుల్లో పంచుకోండి.
మీ స్నేహితుల్లో కనీసం 11 మందికి ఈ సందేశాన్ని పంపించి, దీని ప్రాముఖ్యతను వివరించండి.
ధన్యవాదాలు.
జై భారతమాత!
ప్రతి ఒక్కరూ ఈ సందేశాన్ని తప్పకుండా చదవాలి. ఎంత పెద్ద సందేశమైనా పూర్తిగా చదవాలి.నా దేశం హిందూ దేశం.

## నవదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

- శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరస్వతీ దేవి
- అలంకరణలో అమ్మవారి దర్శనం

అక్టోబర్ 16 ,10,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త :



భూపాలపల్లి జై శంకర్ జిల్లాగోరికొత్తపల్లి నవదుర్గ మాత ఆలయంలో శ్రీశ్రీశ్రీ నిత్యానందగిరి స్వాములవారి, మాతా మైత్రేయి, సద్గురు శ్రీశ్రీశ్రీ మహాదేవి మాతాజీ ఆశీర్వాదాలతో నవదుర్గ మాత ఆలయ కమిటీ, భక్త కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు నవదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతీ దేవి అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సూదనబోయిన ఓంప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఘుసాల తిరుపతి, భక్త కమిటీ అధ్యక్షులు కరెట్లపెల్లి రాజేందర్, కట్ల ప్రకాష్, బాషిపెల్లి అశోక్, నిమ్మల రాజు, సుకినే సంజీవ్, అప్పని సంపత్, నాయకులు మటికె సంతోష్, చిగురుమామిడి కుమారస్వామి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నాంద్రె సునీత రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతితో మమేకమైన పండుగ బతుకమ్మ..



(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 16, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

ప్రకృతితో మమేకమైన పండుగ బతుకమ్మ అని సంస్కార భారతి జిల్లా కార్యదర్శి మాధురి అన్నారు. నిజామాబాద్ నగరంలోని న్యూ ఎన్జీవోస్? కాలనీలోని అమృత్?పార్క్?లో బతుకమ్మ సంబరాలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**అంబరాన్నంటిన సంబరాలు..**

అమృత్?పార్క్?లో శుక్రవారం నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలంతా తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి వాటిచుట్టూ ఆడిపాడారు. మాధురి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి సంప్రదాయానికి ప్రతీకగా బతుకమ్మ నిలుస్తోందన్నారు. బతుకమ్మ పండగను సంస్కార భారతి ఇందూరు శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ప్రోత్సహిస్తూ బహుమతులు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్కార భారతి ప్రతినిధులు కంకణాల భాగ్యలక్ష్మి, లక్ష్మణ్ గుత్ప, నగర కన్వీనర్ నగుర్తి శంకర్, సాహిత్యశాఖ కేవీ రమణాచారి, నాగనాథ్, మధుసూదనా చారి, శశిరేఖ, శ్రీలత, శ్రీకాంత్, మల్లేష్, సాయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి





పటాన్ చేరు అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి:

శేరిలింగంపల్లి నియోజకవర్గం, భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జీ. కాలనీలో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యురాలు సరిత గారి నివాసంలో నిర్వహించిన అమ్మవారి పూజా కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఓల్డ్ ఎం.ఐ.జీ. కాలనీలో ఫోర్త్ బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, దేవి నవరాత్రులు చెడుపై మంచి సాధించిన విజయానికి, స్త్రీశక్తి వైభవానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో భక్తిశ్రద్ధలతో ఆరాధించడం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు కాలనీవాసులందరినీ ఒకచోట చేర్చి భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని ఆమె తెలిపారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులకు, కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతనంగా ఎన్నుకోబడిన ఫ్యాక్స్ చైర్మన్ ఉమన్నగారి భాస్కర్ రెడ్డిని సన్మానించిన వివేక్ వెంకటస్వామి.

తూప్రాన్/ మనోహరాబాద్ అక్టోబర్ 16 మన మీ వార్త ప్రతినిధి. :





కొత్తగా ఎన్నుకోబడిన ఫ్యాక్స్ చైర్మన్ కార్యక్రమంలో మాట్లాడుతు ఇది ఒక మంచి తరుణం ఐక్యమత్యంతో కాంగ్రెస్ సత్తా చాటి గజ్వేల్ నియోజక వర్గంపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. వర్గాలు ఎన్ని ఉన్నా ఎన్నికల సమయంలో అందరం ఏకతాటిపై నిలబడి గజ్వేల్ లో కాంగ్రెస్ జెండా ఎగరడానికి ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తూప్రాన్ ఫ్యాక్స్ చైర్మన్ ఉమన్నగారి భాస్కర్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు 17 ఇందిర మహిళను ఒక సిద్దిపేట జిల్లాకే మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకంలో అనేక పథకాలను ప్రజలకు అందిస్తున్నారని వివరించారు. ప్రజలకు సన్నబియ్యం అలాగే విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ పథకం ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ స్కూల్లో ఉచిత కరెంట్ ఉచిత బస్సు ఇలాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి అన్నారు. కేవలం ప్రజల సొమ్ముతో 22 ఎకరాలు ఉన్న కెసిఆర్ నేడు 330 ఎకరాలు ఎలా సంపాదించాడని ప్రశ్నించారు.

**కేసీఆర్ కు మూడు ఫైవ్ స్టార్ హోటల్ లు ఉండడం ప్రజలు గమనించాలన్నారు.**

వంద మందికి సరిపోయే ఫామ్ హౌస్ ను ఒక్కరి కోసం నిర్మించుకోవడం ప్రజాధనం కాదా అని ప్రశ్నించారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని కుంటి సాకులు చెప్పి నేడు ఆయన సొంత వ్యవసాయ క్షేత్రానికి మల్లన్న సాగర్ నిర్మించుకొని 51 టిఎంసిల నీరు నిల్వ ఉండేటట్టు అక్కడ నుండి ఎత్తిపోతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్ కు తరలించడం ప్రజలు గమనించాలన్నారు. అనంతరం మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతు కాంగ్రెస్ కోసం పార్టీ జెండా కోసం గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని నిజమైన కాంగ్రెస్ కార్యకర్తకు గుర్తింపు లభించడం అనేది నేడు పిసిసి అధ్యక్షులు సీఎం రేవంత్ రెడ్డికే సాధ్యమని వివరించారు. పదవులు ఉంటాయి పోతాయి కానీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు రిటైర్మెంట్ లేదని ఈ సందర్భంగా తెలిపారు. బలమైన క్యాడర్ కాంగ్రెస్ కు ఉందని గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 1200 మంది యువకులను బలిదానం తీసుకున్న ఘనత కేసిఆర్ కు వారి కుటుంబానికి దక్కుతుందన్నారు పేదవారిని పొట్టన పెట్టుకోవడమే వారి కుటుంబానికి అలవాటని కాంగ్రెస్ పార్టీ కులాలకు మతాలకు అతీతంగా అందరిని కలుపుకొని దేశం కోసం ప్రజాస్వామ్య విలువల కోసం వ్యవస్థను కాపాడడానికి కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. బిజెపి టిఆర్ఎస్ గ్లోబల్ ప్రచారాన్ని కార్యకర్తలు తింపి కొట్టాలన్నారు. మైనంపల్లి హనుమంతరావు అన్న విలువలతో కూడిన రాజకీయ మార్గ నిర్దేశంతో పనిచేస్తున్నామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు చిట్కుల మైపాల్ రెడ్డి మాట్లాడుతు బలమైన క్యాడర్ తో ప్రజల కోసం పార్టీ కోసం పనిచేసే నిబద్ధత కలిగిన కార్యకర్తలు మనకు ఉన్నారని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ జెండా ఎజెండాతో ముందుకు వెళ్లాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడానికి కలిసికట్టుగా ఐక్యమత్యంగా ముందుకెళ్తున్నామని పార్టీ ఏది చెబితే అది చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు పార్టీ కోసమే ఏదానికైనా సిద్ధమేనని పార్టీ ఏది శాసిస్తే అది అనుసరించి తీరుతామని ఆయన వివరించారు అనంతరం నూతనంగా ఫ్యాక్స్ చైర్మన్ గా ఎన్నికైన ఉమ్మన్నగారి భాస్కర్ రెడ్డి ప్రమాణ స్వీకార అనంతరం సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతు తనపై ఉంచిన బాధ్యత సక్రమంగా నిర్వర్తించి రైతులకు మేలు చేసే విధంగా తన వంతు ప్రతి విషయంలో ముందుండి కృషి చేస్తానన్నారుఈ పదవి కేవలం రైతుల కోసం అంకితం చేసి ప్రజాసేవలో ముందు ఉంటానని తాను కార్యకర్తగా నాయకునిగా ప్రజలకు అనేక సేవలు చేసి కార్యకర్తలకు గుర్తింపు వచ్చే విధంగా బ్యాంక్ చైర్మన్ పదవిని అలంకరించడం కేవలం రైతులకు సేవ చేయడం కోసమేనని అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విజయవంతంగా పరిపాలన కొనసాగిస్తానని అధిష్టానానికి ప్రభుత్వానికి అందరికీ హామీ ఇస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ సత్తా బలమైన క్యాడర్ ను నిర్మాణం చేయడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఎన్ని వర్గాలు ఉన్నా అందరిని కలుపుకుపోయి అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు తన బలం కార్యకర్తలేనని కాంగ్రెస్సే తన బలగమని ఆయన ఈ సందర్భంగా వాక్యానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జూపల్లి మల్లారెడ్డి, తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు గరిగే నర్సింగ్ రావు, వైస్ ప్రెసిడెంట్ కొక్కొండ చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లైన్ లయన్ డాక్టర్ అష్షర్బాయ్, ఇంద్రకరణ్ శ్రీనివాస్ రెడ్డి,తాడురి కృష్ణారెడ్డి, గుండ్రెడ్డిపల్లి సర్పంచ్ దోమలపల్లి యాదమ్మ కృష్ణ, నాయకులు బంగరిగాళ్ళ రామస్వామి, జావిద్ పాషా, కొడిపాక వెంకటేశం గుప్త,బజారు విశ్వరాజు, ఆకుల శ్రీరాములు, ఫ్యాక్స్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎరుకల నర్సింహ, డైరెక్టర్లు బియ్యాని తిరుపతి రెడ్డి, మన్నె తిరుపతి, నక్కలపల్లి బాలమణి, పల్లెపాటి రామచంద్ర రెడ్డి,ఎంగలి అనిల్ కుమార్, మన్నె ధర్మేందర్, రావెల్లి కృష్ణ, దండు సత్యనారాయణ పాల్గొన్నారు..

## ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు..

- రేవంత్ రెడ్డికి విద్యుత్‌పై విజన్ లేదు.. వ్యవసాయంపై అవగాహన లేదు..
- కేసీఆర్ హయాంలో నిరంతర విద్యుత్ సరఫరా..
- కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు..
- రూ.5,420 కోట్ల విద్యుత్ బిల్లుల భారం ప్రజలపై మోపే హక్కు ఎవరిచ్చారు?
- నీళ్లున్నా మోటార్లు నడపక పంటలు ఎండబెడుతున్నారు.
-చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..

17,10, 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త :

హనంకొండ జిల్లా పరకాల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. శుక్రవారం పరకాలలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ...

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యుత్ రంగంపై స్పష్టమైన విజన్ లేదని, వ్యవసాయంపై కనీస అవగాహన కూడా లేదని మండిపడ్డారు. ఒకవైపు కరెంటు కోతలు, మరోవైపు విద్యుత్ బిల్లుల భారంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతోపాటు పరకాల నియోజకవర్గంలో సంగెం మండలంలోని నల్లబెల్లి, గవిచర్ల,దామెర మండలంలోని ఊరుగొండ,కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ,పరకాల మండలంలోని నాగారం,నడికుడ మండలంలోని వరికోల్ ప్రాంతాల్లో నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. చెక్‌డ్యాంల నిర్మాణంతో సాగునీటి వసతుల మెరుగుదలకు కృషి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో రైతులు మూడు పంటలు పండించేలా ప్రోత్సహిస్తే, నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పంటలు వేయవద్దనే పరిస్థితులను కల్పిస్తోందని విమర్శించారు.



**నీళ్లున్నా.. పంటలు ఎండుతున్నాయి..**

కన్నెపల్లిలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ మోటార్లు నడపకపోవడంతో రైతులకు సాగునీరు అందడం లేదని ఆరోపించారు. చేతికొచ్చే దశలో ఉన్న పంటలు విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల వల్ల ఏర్పడిన కృత్రిమ కరువని ధ్వజమెత్తారు. ఎల్‌నినో, కొవిడ్ వంటి విపత్కర పరిస్థితుల కంటే కాంగ్రెస్ పాలన రైతులకు ప్రమాదకరంగా మారిందని విమర్శించారు.

**సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పెంచాలి..**

రాష్ట్రంలో విద్యుత్ కోతలను తక్షణమే నివారించి, వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిని పెంచి విద్యుత్ అవసరాలను తీర్చాలని సూచించారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ లక్ష్యమని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. విద్యుత్ రంగంపై దృష్టి సారించకుండా రాజకీయ విమర్శలు, ప్రచారానికే పరిమితమవుతున్నారని ఆరోపించారు.

**రూ.5,420 కోట్ల భారం ప్రజలపై ఎందుకు?**

పండుగ వేళ ప్రజలకు శుభవార్త చెప్పాల్సిన ప్రభుత్వం విద్యుత్ బిల్లుల పెంపుతో ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. బతుకమ్మ పండుగ జరుపుకునేందుకు చెరువుల్లో నీళ్లు లేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.5,420 కోట్ల విద్యుత్ బిల్లుల భారాన్ని వినియోగదారులపై మోపే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని, విద్యుత్ కోతలను నివారించి ప్రజలపై అదనపు బిల్లుల భారం పడకుండా చర్యలు తీసుకోవాలని చల్లా ధర్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొకాశి ముండాల వద్ద ఘనంగా దసరా పూజలు







కాసిపేట, అక్టోబరు 16:(మన మీ వార్త మండల ప్రతినిధి) :

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్, గాంధారి ఖిల్లా పొలిమేర ప్రాంతంలోని మొకాశి ముండాల వద్ద కోవ వంశ మొకాశీలు దసరా పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే ఆనవాయితీలో భాగంగా ఈ ఏడాది కూడా గురువారం అర్ధరాత్రి వరకు పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఆయా గ్రామాల సర్పంచులు, పటేళ్ల సహకారంతో వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు గాంధారి ఖిల్లా కోవ మొకాశి వంశీయుల సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు కోవ భాగుబాయి తెలిపారు. ఈ సందర్భంగా కోవ మొకాశి వంశ వారసుడు కోవ సూరు మాట్లాడుతూ.. తాతముత్తాతల కాలం నుంచి వస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఆచార వ్యవహారాలను పాటిస్తూ ప్రతి ఏటా నియమ నిష్ఠలతో దసరా పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పూజా కార్యక్రమాలకు సహకరించడంతో పాటు వసతి సౌకర్యాలు కల్పించిన మద్దిమడ, దేవాపూర్, తాటిగూడ గ్రామాల సర్పంచులు ఆడ జంగు, రాయి సిడం రాందాస్, మడావి వెంకటేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల రాయి సెంటర్ సార్మేడి కుంరం జనార్ధన్, ఆదివాసీ సేన జిల్లా ఉపాధ్యక్షుడు కొడప అనంతరావు, ప్రధాన కార్యదర్శి పెంద్రం శంకర్, దుబ్బగూడ పటేల్ కోవ లింగు, చింతగూడ పటేల్ గావ్డే జంగు, దేవాపూర్ పటేల్ రాయి సిడం అచ్చుంతరావు, లక్ష్మీపూర్ పటేల్ ఆడ జంగు, గుర్వాపూర్ యువకులు సిడం అర్జున్, ఆడ శ్రీనివాస్, ఆడ సాగర్, ఆత్రం మధుకర్, పెంద్రం భీంరావు, ఆడ ప్రేమ్‌కుమార్, ఆడ కళ్యాణ్, మెస్రం గంగు, కోవ పరివార్ సభ్యులు కోవ రాము, కోవ కేసు, కోవ సూరు, కోవ దేవ్‌రావు, కోవ భాగుబాయి, కోవ అనంతరావు, కోవ ధర్ము తదితరులు పాల్గొన్నారు.

# మండల సమస్యలు పరిష్కరించాలి

– తహసీల్దార్‌కు అఖిలపక్ష నాయకుల వినతి

**కాసిపేట, అక్టోబరు 16 (మన మీ వార్త మండల ప్రతినిధి):**



కాసిపేట మండలంలోని రహదారులు, ఆరోగ్య ఉపకేంద్రాలు, గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. సమస్యలను పరిష్కరించకుంటే బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పాదయాత్ర చేపడతామని హెచ్చరించారు.

కాసిపేట ప్రధాన రహదారిలో సుమారు 500 మీటర్ల మేర రోడ్డు దెబ్బతిని నాలుగేళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టలేదని నాయకులు పేర్కొన్నారు. కాసిపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణం పూర్తయి రెండేళ్లు, గట్రావుపల్లి ఉపకేంద్రం నిర్మాణం పూర్తయి 15 ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదని తెలిపారు. కొండాపూర్ యాప ప్రధాన రహదారిలో 30 మీటర్ల మేర రోడ్డు దెబ్బతిన్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.కాసిపేటలోని గురుకుల పాఠశాలను తొమ్మిదేళ్లుగా బెల్లంపల్లిలో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని, దాన్ని కాసిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ తరగతి గదులు, క్రీడా మైదానం, తాగునీటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సౌకర్యాలను వినియోగించుకోకుండా ఇతర ప్రాంతంలో పాఠశాల నిర్మాణానికి ప్రయత్నించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల అభివృద్ధిపై ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి ఉంటే ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, బీఆర్ఎస్ కాసిపేట మండల ఇన్‌ఛార్జి సోదారి సురేష్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి దుర్గం సుధాకర్, కాంగ్రెస్ మండల యువజన విభాగం ఉపాధ్యక్షుడు భూక్య తిరుపతి నాయక్, కాంగ్రెస్ నాయకుడు బన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నుకోబడిన వారి సన్మాన కార్యక్రమానికి బైక్ ర్యాలీతో బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**మనోహరాబాద్ అక్టోబర్16 మన మీ వార్త ప్రతినిధి.**





తూప్రాన్ ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ గా ఉమ్మన్న భాస్కర్ రెడ్డి,వైస్ చైర్మన్ గా ఎరుకలి నర్సింహ్మ,డైరెక్టర్ లుగా కొక్కొండ శశిభూషణ్ రెడ్డి,ధర్మేందర్,వెంకటాపురం కృష్ణ రెడ్డి,దండు సత్యనారాయణ,తిరుపతి రెడ్డి,రావెల్లి కృష్ణ,రామచంద్ర రెడ్డి,తిరుపతి,అనిల్,దుర్గమ్మ,బాలమణిలను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలకు కాళ్లకల్ గ్రామ పంచాయతీ నుండి బైక్ ర్యాలీతో బయలుదేరి మాజీ సర్పంచ్ మంజుల మల్లారెడ్డి ఇంటి వద్ద నూతనంగా ఎన్నుకోబడిన వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన వారితో జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటు నినాదాలతో ర్యాలీగా మనోహరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,మాజీ ఎంపీపీ లు,ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీలు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు,మున్సిపల్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిదులు లు,వైస్ ప్రెసిడెంట్ లు,ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు ,యుత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ మండల అధ్యక్షులు,మైనార్టీ అధ్యక్షులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండాపూర్ సర్పంచ్ రాము యాదవ్, నాగరాజు గౌడ్, ఎరుకల వెంకటేష్, నాగులపల్లి వెంకటరెడ్డి పెద్దింటి చంద్రయ్య, ఎర్ర వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో ఘనంగా గౌడ్ హాస్టల్ నూతన భవనం ప్రారంభం

– విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

**పటాన్‌చెరు, అక్టోబర్ 16 (మీ వార్త ప్రతినిధి):**





పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ్ హాస్టల్ భవనాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు.

**విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడంలో గౌడ్ హాస్టల్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో ఉంటూ చదువుపై దృష్టి సారించేందుకు ఇటువంటి వసతి గృహాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.

నూతన హాస్టల్ భవనం అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు వసతి పరంగా మరింత ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి తోడ్పాటు అందించవచ్చని పేర్కొన్నారు.

**విద్యాభివృద్ధికి వసతి గృహాలు దోహదం**

విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు వసతి గృహాలు ఉపయోగపడతాయని నాయకులు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి ఇటువంటి భవనాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

నందిగామలో గౌడ్ హాస్టల్ నూతన భవనం ప్రారంభం కావడంతో విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గౌడ్ సంఘం ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ పర్యటన.. పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులకు సూచనలు.

**మనోహరాబాద్ అక్టోబర్ 16 మన మీ వార్త ప్రతినిధి.**

-దండుపల్లిలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ పర్యటన పారిశుద్ధ్య నిర్వహణ,

-గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన చెత్త వేరు చేసే విధానంపై అధికారులకు సూచనలు



మండలంలోని దండుపల్లి గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ శుక్రవారం పర్యటించారు. గ్రామ పంచాయతీలో అమలు చేస్తున్న పారిశుద్ధ్య నిర్వహణ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పంచాయతీ రికార్డుల నిర్వహణను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గ్రామంలో ఫోర్‌వే సిగ్రిగేషన్‌లో భాగంగా సానిటరీ వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానాన్ని పరిశీలించారు. చెత్తను వేర్వేరుగా సేకరించడం, వర్గీకరించడం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి, పొడి తదితర వ్యర్థాలను వేర్వేరుగా నిర్వహించే విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.

అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డుల నిర్వహణను పరిశీలించి, పంచాయతీ పరిపాలనకు సంబంధించిన వివరాలను సమీక్షించారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీలను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించారు. మొక్కల సంరక్షణ, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు.

అలాగే గ్రామంలోని డంప్ షెడ్‌ను సందర్శించి, ఘన వ్యర్థాల నుంచి సేంద్రీయ ఎరువును తయారు చేసే కంపోస్టింగ్ విధానాన్ని పరిశీలించారు. వ్యర్థాలను సక్రమంగా వేరు చేసి కంపోస్టింగ్ ప్రక్రియ ద్వారా ఉపయోగకరమైన సేంద్రీయ ఎరువుగా మార్చడం వల్ల గ్రామ పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ విధానాలను నిరంతరం పర్యవేక్షిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డీఎల్‌పీవో సాయిబాబా, ఎంపీడీవో ప్రీతి రెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగరాజు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పనులు నాణ్యతతో చేపట్టాలి

**పలు డివిజన్లలో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్...**



**నిజామాబాద్** : నగరంలో చేపట్టబోయే పనులను నాణ్యతతో నిర్మించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 23, 24, 6, 48వ డివిజన్లలో రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జరిగిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్ కు రూ.20 లక్షలు కేటాయించార న్నారు. ఈ నిధులతో ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే ఖిల్లా రామాలయ అభివృద్ధిలో భాగంగా రోప్ వే కు సంబంధించిన డిపిఆర్ కూడా సిద్ధమవుతుందని చెప్పారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిజామాబాద్ నియోజకవర్గానికి నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా సీడీపీ నిధుల కోసం అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు, స్రవంతిరెడ్డి, సుమిత్ర కిషోర్, విజయ మల్లేష్ యాదవ్, ప్రసన్న శ్యామల సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా విశ్వేశ్వర్ రావు గుప్తా నియామకం

**బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ 16 (మన మీ వార్త)**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ – 10 పరిధిలోని 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా విశ్వేశ్వర్ రావు గుప్తా నియమితులయ్యారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రావు గుప్తా మాట్లాడుతూ,నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అదేవిధంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేర వేసేలా ముందుండి పనిచేస్తానని పార్టీ సిద్ధాంతాలు ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో ముందుకు సాగుతూ నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు.

## కుంకుమేశ్వరాలయంలో సామూహిక కుంకుమార్చన

– మూల నక్షత్రంలో సరస్వతీ పూజ

– భారీగా తరలివచ్చిన మహిళలు



**17,10, 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త :**

హనంకొండ జిల్లాపరకాల పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవస్థానంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని సరస్వతీ పూజతో పాటు సామూహిక మహా కుంకుమార్చన నిర్వహించారు. ప్రముఖ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్‌కుమార్ శర్మ ఆచార్యత్వంలో, ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో శైవాగమోక్తంగా పూజా కార్యక్రమాలు జరిపారు. పట్టణంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు మాట్లాడుతూ పరకాల పట్టణం సుభిక్షంగా ఉండాలని, పట్టణ ప్రజలపై శ్రీ కుంకుమేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వంశపారంపర్య అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## చెంగిచెర్లలో ఘనంగా దేవీ శరనవరాత్రి ఉత్సవాలు

– శెట్టి హరికాంత్ గుప్తా ను శాలువాతో సన్మానించిన మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్

**బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ 16 (మన మీ వార్త) :**





మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధి చెంగిచెర్లలోని శ్రీ వెంకటేశ్వరా కాలనీలో శ్రీ దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఘనంగా దేవీ శరనవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు అమ్మావారు శ్రీ జ్ఞాన సరస్వతి దేవీ మాత అలంకరణలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వరా కాలనీ అధ్యక్షులు సాయి లక్ష్మి డెవెలపర్స్ అధినేత, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు శెట్టి హరికాంత్ గుప్తా, ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులతో కలిసి మండపంవద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ చెంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త రవి గౌడ్,కొత్త నాయకులు కొత్త కిషోర్ గౌడ్, కుర్రి శివ శంకర్, బిజెపి నాయకులు ఎనుగు సుదర్శన్ రెడ్డి, ముఖ్య అతిధులుగా విచ్చేసి మండపంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజాల కార్యక్రమంలో పాల్గొని. అనంతరం అన్నదాన కార్యక్రమంలో కాలనీ వాసులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శెట్టి హరికాంత్ గుప్తా మాట్లాడుతూ... అమ్మవారి దయవల్ల బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల ప్రజలందరూ ముఖ్యంగా శ్రీ వెంకటేశ్వరా కాలనీ వాసులు సుఖ సంతోషాలతో ఉండాలని చెంగిచెర్ల ప్రజలకు భవాని యూత్ అసోసియేషన్ సభ్యులకు దేవీ శరనవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపినారు.

## చిన్నారిని ఆశీర్వదించిన వెంకటేష్ నవీన్



**చిట్యాల అక్టోబర్ 16 మీ వార్త :**

చిట్యాల గ్రామపంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి కుమారుడి తొట్టెలు వేసే కార్యక్రమం మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల వారి స్వగ్రామంలో జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిట్యాల గ్రామ ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ 4వ వార్డు సభ్యులు తౌటం నవీన్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## పండుగ వేళ ఇసుక రవాణా నిలిపివేత

**చిట్యాల, అక్టోబర్16 (మీ వార్త) :**




దసరా పండుగ సందర్భంగా నేడు అనగా శనివారం నుండి ఈనెల 21వ తారీకు వరకు మండలంలో ఇసుక రవాణాను నిలిపివేస్తున్నట్లు తహసీల్దార్ వసంతరావు, ఎస్సై పోచంపల్లి సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతుల పరిరక్షణ దృశ్య ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎవరైనా నిబంధనలకు విరుద్ధం ఇసుక రవాణా చేపడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవాని అన్నారు. ఇసుక కూలీలు ట్రాక్టర్ యజమానులు గమనించి సహకరించాలని నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై మంత్రి వర్గం వెంటనే నిర్ణయం తీసుకోవాలి

**– టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**

**భూపాలపల్లి అక్టోబర్ 16 (మీ వార్త) :**



జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) యాక్టింగ్ ప్రెసిండెంట్ పిల్లి రాంచందర్, ప్రధానకార్యదర్శి బి బసవపున్నయ్య డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై ఇండ్ల స్థలాల విషయాన్ని తేల్చాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టులు ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని త్యాగరాయగాన సభలో ఫెడరేషన్ రాష్ట్ర ఆఫీసు బేరర్ల సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనేక జిల్లాల్లో కొత్త అక్రిటిడేషన్ కార్డులు ఇచ్చినప్పటికీ చాలా మంది అర్హులైన జర్నలిస్టులకు నిరాకరిస్తున్నారని చెప్పారు. కొత్త అక్రిడిడేషన్లతోపాటు జర్నలిస్టులకు హెల్త్‌కార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై కేసులు ఉన్నాయని చెప్పి కొంత మంది జిల్లా కలెక్టర్లు సీనియర్ జర్నలిస్టులకు కూడా అక్రిడిడేషన్లు ఆపుతున్నారనీ, ఇలాంటి చర్యలను ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. రోజు రోజుకు జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పారు. వీటి నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 'జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం' తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్, గుడిగ రఘు, బి రాజశేఖర్, కార్యదర్శులు బి దయాసాగర్, ఈ చంద్రశేఖర్, బి జగదీష్, కొప్పు నిరంజన్, సలీమ, గంద్ర నవీన్, వెంకటేష్,బి దామోదర్, బిక్షపతీ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని డిప్యూటేషన్ ను వెంటనే రద్దు చేయాలి

**– రాఘవపూర్ గ్రామ సర్పంచ్ అంబాల కిరణ్ కుమార్**

**టేకుమట్ల అక్టోబర్ 16 (మన మీ వార్త ) :**



టేకుమట్ల మండలం రాఘవపూర్ పాఠశాలలో ఉపాధ్యాయుని డిప్యూటేషన్ వెంటనే రద్దు చేయాలని రాఘవపూర్ సర్పంచ్ అంబాల కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని విద్యాశాఖ ఉన్నత ధికారులకు విజ్ఞప్తి చేశారు.
ఇటీవల ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా మా గ్రామంలోని ఎంపీపీ ఎస్ రాఘవాపూర్ లో పనిచేస్తున్నటువంటి డీఎస్సీ 2008 కాంటాక్ట్ ఉపాధ్యాయుడు రాచర్ల ప్రవీణ్ కుమార్ ములుగు ఘన్పూర్ మండలంలోని బొబ్బలోనిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు సర్దుబాటు చేస్తూ ప్రాథమిక ఉత్తర్వులు అధికారులు విడుదల చేయడం జరిగింది. దీనివల్ల మా గ్రామంలోని విద్యార్థులకు విద్యాపరంగా తీవ్ర అన్యాయం జరుగుతుంది. మా రాఘవాపూర్ ప్రాథమిక పాఠశాల మూతపడే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వానికి విద్యాశాఖ ఉన్నతాధికారులకు మనవి చేయునది ఏమనగా మా రాఘవాపూర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి రాచర్ల ప్రవీణ్ కుమార్ వేరే పాఠశాలకు సర్దుబాటులో భాగంగా పంపకుండా నిలుపుదల చేస్తూ మా పాఠశాలలోనే కొనసాగించాల్సిందిగా రాఘవపూర్ సర్పంచ్ అంబాల కిరణ్ కుమార్, గ్రామస్తులు, విద్యార్థి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

## నిమ్స్‌లో గాజర్ల అశోక్ అన్న ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**టేకుమట్ల అక్టోబర్ 16 (మన మీ వార్త )**



హైదరాబాద్ లో అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ని కాంగ్రెస్ నాయకులు కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకుంటూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతుల శ్రీనివాస్ మరియు సర్పంచ్ లు అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అశోక్ త్వరగా కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శలో సర్పంచులు కుర్రె మల్లయ్య యాదవ్, నాంపల్లి వీరేశం, బొడ్డు తిరుపతి, అంబాల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్, పీర్జాదిగూడ డివిజన్లలో దుర్గామాతను దర్శించుకున్న - మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్







**బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ 16 (మన మీ వార్త) :**

బోడుప్పల్, పీర్జాదిగూడ డివిజన్లలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకలని పేర్కొంటూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలు షాపుల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న - తుంగతుర్తి రవి








**బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ 16 (మన మీ వార్త) :**

మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన పలు వ్యాపార సంస్థల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని, షాపుల యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా శ్రీ శ్రీవాణి ఎంటర్‌ప్రైజెస్, వెంకటేశ్వర ట్రేడర్స్, క్లాత్ వరల్డ్, షాపుల ప్రారంభోత్సవాల్లో పాల్గొని, వ్యాపారాలు విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, స్థానికంగా నూతన వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం వల్ల ప్రజలకు అవసరమైన వస్తువులు అందుబాటులోకి రావడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వ్యాపార రంగంలో ముందుకు వస్తున్న వ్యాపారవేత్తలను ప్రోత్సహించాలని, ప్రతి ఒక్కరూ తమ వ్యాపారాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం లో పప్పుల అంజిరెడ్డి,ఐలయ్య యాదవ్, షోయబ్, నవీన్, శ్రీను, మల్లేష్, పంగ ధనరాజ్, శంసుద్దీన్ మరియు స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,వివిధ పార్టీల నాయకులు,వ్యాపార సంస్థల యజమానులు, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**– కాటా రాజు సునీత ఆధ్వర్యంలో వేడుకలు..**

**ఆటపాటలతో అలరించిన మహిళలు**

**– ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ..**

**మాజీ కార్పొరేటర్ సింధు అధర్స్ రెడ్డి..**

**– జబర్దస్త్ కళాకారుల పాటలతో సందడి**





**పటాన్‌చెరు, అక్టోబర్ 16 (మీ వార్త ప్రతినిధి):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. కాటా రాజు సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటపాటలతో సందడి చేశారు. దీంతో అమీన్‌పూర్ ప్రాంతం పూల పండుగ శోభతో కళకళలాడింది.

తంగేడు, గునుగు, బంతి, చామంతి, గుమ్మడి తదితర పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు ఆలపించారు. మహిళల ఆటపాటలు, కోలాటాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**కళాకారుల పాటలతో సందడి**

జబర్దస్త్ బృందానికి చెందిన రచ రవి, వినోద్ తమ పాటలతో ప్రేక్షకులను అలరించారు. కాజీపల్లి కళాకారుల బృందం ప్రదర్శనలు, గాయని ఉషారాణి ఆలపించిన పాటలు వేడుకలకు మరింత కళను తీసుకొచ్చాయి. కళాకారుల పాటలకు మహిళలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా స్పందించారు.

**సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ**

ఈ సందర్భంగా నిర్వాహకురాలు కాటా రాజు సునీత మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల జీవన విధానానికి, ప్రకృతితో ముడిపడిన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సహజంగా లభించే పూలతో బతుకమ్మలను పేర్చడం ప్రకృతి పట్ల గౌరవాన్ని, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను చాటిచెబుతుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.

**మహిళల్లో ఐక్యతను పెంపొందించే పండుగ**

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పటాన్‌చెరు ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ హాజరయ్యారు. బతుకమ్మ పండుగ మహిళలను ఒకచోట చేర్చి ఐక్యత, ఆత్మీయతను పెంపొందిస్తుందని ఆమె అన్నారు. తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెప్పే పండుగల్లో బతుకమ్మకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను మోసుకుంటూ వేడుకల్లో పాల్గొనడం పండుగకు మరింత శోభను తీసుకొచ్చిందన్నారు.

అమీన్‌పూర్‌లో నిర్వహించిన ఈ సంబరాలు తెలంగాణ పూల పండుగ వైభవాన్ని చాటిచెప్పాయి. మహిళలు, స్థానిక ప్రజల ఉత్సాహంతో వేడుకలు సందడిగా సాగాయి.

# ప్రపంచానికి 'ఏఐ వార్మ్'ల ముప్పు.. ముందే హెచ్చరిస్తున్న నిపుణులు!

టెక్నాలజీ ప్రపంచంలో సరికొత్త ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. 'ఏఐ వార్మ్' పేరుతో పిలుస్తున్న ఈ ముప్పు గురించి ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్ తన ఫ్రాంటియర్ రెడ్ టీమ్ పరిశోధనలో హెచ్చరించింది. డేటా సెంటర్లతో సంబంధం లేకుండా, ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయిన సాధారణ గృహోపకరణాలలోకి చొరబడి, తమంతట తాముగా వ్యాపించగల సామర్థ్యం చిన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మోడళ్లకు త్వరలోనే రావచ్చని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఇది ఇంటర్నెట్ భద్రతకు పెను సవాలుగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

**ఏమిటీ ఏఐ వార్మ్?**

సాధారణంగా కంప్యూటర్ వైరస్‌లు కోడ్ రూపంలో ఒక పరికరం నుంచి మరొకదానికి వ్యాపిస్తాయి. కానీ, ఏఐ వార్మ్‌లు దీనికి భిన్నం. వీటిని 'వెయిట్-బేస్డ్ రెప్లికేటర్లు' అని పిలుస్తున్నారు. అంటే, ఇవి కేవలం కోడ్‌ను కాకుండా, తమ ఏఐ మోడల్ బరువు (ఙవఱస్త్రష్ట్రం) మొత్తాన్ని మోసుకెళతాయి. స్మార్ట్ టీవీలు, రిఫ్రిజిరేటర్లు, సెక్యూరిటీ కెమెరాలు, చౌకైన ఆండ్రాయిడ్ టీవీ బాక్సుల వంటి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) పరికరాలను లక్ష్యంగా చేసుకుని, వాటి హార్డ్‌వేర్‌పై తమను తాము ఇన్‌స్టాల్ చేసుకుంటాయి. అక్కడి నుంచి నెట్‌వర్క్‌లోని ఇతర పరికరాలకు వ్యాపిస్తాయి. వీటికి సెంట్రల్ కమాండ్ వ్యవస్థ ఉండదు కాబట్టి, ఒక్కసారి వ్యాపించడం మొదలుపెడితే వీటిని అరికట్టడం చాలా కష్టమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**పరిశోధనలో ఏం తేలింది?**

ఈ ముప్పుపై ఆంత్రోపిక్ రెడ్ టీమ్ బృందం పలు ప్రయోగాలు నిర్వహించింది. గూగుల్‌కు చెందిన 'జెమ్మా 4' (26బీ పారామీటర్ల) మోడల్‌ను చౌకైన ఆండ్రాయిడ్ టీవీ బాక్సులపై విజయవంతంగా నడిపారు. అయితే, దాని వేగం చాలా నెమ్మదిగా (సెకనుకు 0.39 టోకెన్లు) ఉన్నట్లు గుర్తించారు. 30 బిలియన్ల కంటే తక్కువ పారామీటర్లు ఉన్న చిన్న ఏఐ మోడళ్లు ఇప్పటికే లక్ష్యాలను గుర్తించడం, యాక్సెస్ పొందడం, తమను తాము ఇన్‌స్టాల్ చేసుకోవడం వంటి పనులను విడివిడిగా చేయగలవని తేలింది. అయితే, ఈ ప్రక్రియలన్నింటినీ ఒకేసారి తప్పుల్లేకుండా పూర్తిచేసే సామర్థ్యం ప్రస్తుతానికి వాటికి లేదు. కానీ, ఏఐ మోడళ్ల అభివృద్ధి వేగాన్ని బట్టి చూస్తే, 2026 చివరి నాటికి ఈ సామర్థ్యాన్ని అవి అందుకోవచ్చని ఆంత్రోపిక్ అంచనా వేస్తోంది.




**ముందస్తు హెచ్చరిక మాత్రమే**

ప్రస్తుతానికి ఇలాంటి 'ఏఐ వార్మ్'లు వాస్తవ ప్రపంచంలో ఇంకా ఆవిర్భవించలేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పరిశోధనలో భాగంగా జరిపిన ప్రయోగాలు కూడా సులభతరం చేసిన నియంత్రిత వాతావరణంలో జరిగాయి. నిజ జీవితంలో వాటి వ్యాప్తి ఇంకా కష్టతరంగా ఉండొచ్చు. అయితే, ఈ పరిశోధనను ఒక ముందస్తు హెచ్చరికగా భావించాలని ఆంత్రోపిక్ సూచించింది. భవిష్యత్తులో ఈ ముప్పును ఎదుర్కోవడానికి వినియోగదారులు, ఐఓటీ పరికరాల తయారీదారులు భద్రతా ప్రమాణాలను కఠినతరం చేయాలని పిలుపునిచ్చింది.

# లిక్కర్ గ్యాంగ్‌కు నిద్ర లేకుండా చేస్తున్న రజత్ భార్గవ



**హైదరాబాద్ :** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,500 కోట్ల లిక్కర్ కుంభకోణం కేసులో(గ్భ్రాంతికర నిజాలు బయటపడ్డాయి. అప్పట్లో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవ విజయవాడ మేజిస్ట్రేట్ కోర్టు ముందు సెక్షన్ 164 కింద న్యాయమూర్తికి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణలో సమర్పించిన ఆధారాలు ఈ స్కామ్ వెనుక ఉన్న అసలు సూత్రధారుల గుట్టును రట్టు చేశాయి. లిక్కర్ దందా మొత్తం నాటి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే పకడ్బందీ కుట్ర ప్రకారం సాగిందని ఆయన వెల్లడించిన నిజాలు పాత పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. 2022 ఏప్రిల్‌లోనే మద్యం సరఫరా, బ్రాండ్ల కేటాయింపుల్లో జరుగుతున్న అక్రమాలను ఆయన గుర్తించారు. పాపులర్ బ్రాండ్లను తొక్కేసి, డిమాండ్ లేని నకిలీ, లోకల్ బ్రాండ్లకు అడ్డగోలుగా ఇండెంట్లు పెట్టడంపై నాటి బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డికి, ప్రత్యేక అధికారి సత్యప్రసాద్‌కు ఆయన మెమోలు జారీ చేశారు. అయితే, ఆ మెమోలను వెనక్కి తీసుకోవాలని, సదరు అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి కోటరీలోని ముఖ్య కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిలు ఆయనపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చారు. రజత్ భార్గవ ఆధారాలతో సహా వీటిని దర్యాప్తు సంస్థలకు ఇచ్చారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నించినందుకు రజత్ భార్గవ రెక్కలు విరిచేసేలా సీఎంవో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎక్సైజ్ స్పెషల్ సీఎస్ పరిధిలో ఉండే ఆర్డర్ ఫర్ సేల్ అధికారాలను ఆయన నుంచి రాత్రికి రాత్రే లాక్కొని, తమకు అనుకూలంగా పనిచేసే కిందిస్థాయి అధికారులకు కట్టబెట్టారు. ప్రసిద్ధ బ్రాండ్ల ఇండెంట్లను మ్యాన్యువల్ విధానంలో మార్చేసి, కమిషన్లు చెల్లించే మద్యం కంపెనీలకే ఆర్డర్లు వెళ్లేలా మాయాజాలం చేశారు. ఈ దందాను సీఎం సమీక్షల్లో రజత్ భార్గవ లేవనెత్తినా, ధనుంజయ్‌రెడ్డి ఆ అంశాలను మినిట్స్‌లో చేర్చకుండా తొక్కిపెట్టేవారని, జగన్ కోటరీ ఆదేశాల మేరకు బెంబేలెత్తించడంతో తాను ఒంటరిగా పోరాడలేక మౌనం వహించాల్సి వచ్చిందని ఆయన వాంగ్మూలంలో పేర్కొన్నారు. మరో(గ్భ్రాంతికర విషయం ఏమిటంటే? వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే ముందు 2019 నుంచి 2024 వరకు జరిగిన రాతపూ ఆర్డర్ల డేటాను, ప్రభుత్వ రికార్డులను మాయం చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. అప్పటి ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్‌ను పాత తేదీలతో సంతకాలు చేసి డేటాను ట్యాంపర్ చేయమని సీఎంవో నుంచి ఒత్తిడి తెచ్చారని, ఆయన అంగీకరించకపోవడంతో రజత్ భార్గవపై కూడా ఒత్తిడి పెంచారని తెలుస్తోంది. అయితే, తాము ఈ అక్రమాలకు సహకరించలేదని, దానికి సంబంధించిన రికార్డుల పరంపర ఇప్పటికీ సెక్రటేరియట్ ఫైళ్లలో భద్రంగా ఉందంటూ దానికి సంబంధించిన సాక్ష్యాలను కూడా ఆయన ఈడీ దర్యాప్తు అధికారుల ముందుంచారు. ప్రస్తుతం రజత్ భార్గవ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ఈడీ, సిట్ విచారణను మరింత వేగవంతం చేశాయి. సీఎంవో స్థాయి నుంచి సాగిన రూ. 3,500 కోట్ల కిక్‌బ్యాక్స్, మనీలాండరింగ్ నెట్‌వర్క్ గుట్టు వీడటంతో నాటి ప్రభుత్వ పెద్దలకు అరెస్టు భయం పట్టుకుంది. ప్రజాధనాన్ని దోచుకుని, జనం ప్రాణాలతో చెలగాటమాడిన లిక్కర్ ముఠా అసలు ముసుగులు త్వరలోనే పూర్తిగా తొలగిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# కాంగ్రెస్ ఓటు చోరీ సభ సొంత ప్రభుత్వంపైనే అవిశ్వాసమా?



**హైదరాబాద్ :** తెలంగాణ వేదికగా భారీ ఎత్తున ఓటు చోరీ సభను నిర్వహించాలని, దీనికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా, దేశంలో ఈవీఎంల దుర్వినియోగం , ఓటర్ల తొలగింపుపై జాతీయ స్థాయిలో సాగిస్తున్న పోరాటంలో భాగంగా హైదరాబాద్‌లో ఈ బహిరంగ సభను ప్లాన్ చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గడ్డపై ఈ రకమైన సభను నిర్వహించడం రాజకీయంగా పెద్ద వ్యూహాత్మక తప్పిదమని, ఇది తమ సొంత ప్రభుత్వం సాధించిన ప్రజానుకూల విజయాన్ని తమకు తామే ప్రశ్నించుకోవడం లాంటిదని పొలిటికల్ సర్కిళ్లలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత శాసనసభ ఎన్నికల్లో ఇదే కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో, అవే ఈవీఎంల ద్వారా జరిగిన పోలింగ్‌లోనే కదా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 64 స్థానాలు సాధించి, పదేళ్ల బీఆర్ఎస్ రహిత పాలనకు తెరదీస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పీఠాన్ని అధిరోహించింది? తాము గెలిచిన రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియ అంతా పవిత్రంగా, పారదర్శకంగా జరిగిందని.. ప్రజా తీర్పు వెల్లువెత్తిందని సంబరాలు చేసుకుని, బిజెపి, ఇతర ప్రత్యర్థి పార్టీలు గెలిచిన చోట్ల మాత్రం ఓటు చోరీ జరిగిందని ప్రచారం చేయడం పచ్చి ద్వంద్వ నీతి కాదా అన్న ప్రశ్నవినిపిస్తోంది. సోషల్ మీడియా వేదికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయంపై నెటిజన్ల నుంచి, ముఖ్యంగా ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి శ్రేణుల నుంచి సెటైర్లు పేలుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ ఈవీఎంలు సరిగ్గా పనిచేసి, పక్కనే ఉన్న మహారాష్ట్ర , లోక్‌సభ ఎన్నికల్లో ఫలితాలు తేడా వస్తే ఈవీఎంలలో తప్పు ఉందనడం ఎంతవరకు సమంజసమని నెటిజన్లు నిలదీస్తున్నారు. సొంత రాష్ట్రంలో సభ పెట్టి ఓటు చోరీ అనడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన విజయంపై కాంగ్రెస్ అధిష్ఠానమే అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సంకేతాలు వెళ్తున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో మోదీ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేసేందుకు చేస్తున్న ఈ పోరాటం.. హైదరాబాద్‌ను వేదికగా చేసుకోవడం వల్ల స్థానిక రాజకీయాల్లో అధికార పార్టీకి తీవ్ర నష్టం చేకూర్చే ప్రమాదం ఉంది. తెలంగాణలో బిఆర్ఎస్ ఇప్పటికే కాంగ్రెస్ హామీల అమలు నిరసనలు తెలుపుతోంది. ఈ సమయంలో కాంగ్రెస్ స్వయంగా ఈవీఎంలు, ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు రేకెత్తించేలా సభలు నిర్వహిస్తే కాంగ్రెస్ తీరును బిఆర్ఎస్, బిజెపిలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పక్కా ప్లాన్ చేసుకుంటాయి. ఏదైనా రాజకీయ పోరాటం చేసేటప్పుడు ఆ వేదిక ఎక్కడ ఉందనేది అత్యంత కీలకం. బిజెపి బలంగా ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్ లేదా మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ ఓటు చోరీ సభలను నిర్వహిస్తే కాంగ్రెస్‌కు రాజకీయంగా లబ్ధి చేకూరేది. కానీ తమ సొంత ప్రభుత్వం కొలువుదీరిన తెలంగాణలో ఈ తరహా సభ పెట్టడం వల్ల.. కాంగ్రెస్ గెలిస్తేనేమో ప్రజాస్వామ్యం గెలిచినట్లు.. ప్రత్యర్థులు గెలిస్తే ఓటు చోరీ జరిగినట్లా? అనే ప్రతిపక్షాల విమర్శలకు కాంగ్రెస్ నేతలు సరైన సమాధానం చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం స్థిరమైన పాలన అందిస్తున్న తరుణంలో, రాహుల్ గాంధీని ఇలాంటి వివాదాస్పద అంశంతో తెలంగాణకు తీసుకురావడం కంటే.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించే వేదికగా మార్చుకుంటే కాంగ్రెస్‌కు ఎక్కువ మేలు జరిగేదని ఆ పార్టీలోని సీనియర్ నేతలే గుసగుసలాడుతున్నారు. జాతీయ స్థాయి రాజకీయ ఎజెండాను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవడంలో కాంగ్రెస్ మరోసారి తడబడిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థ




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ప్రజా రవాణాను మరింత సులువుగా, వేగంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. సిటీలో రవాణా రద్దీని తగ్గించేందుకు మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సర్వీసులతో పాటు 'పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్' వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల లీ అసోసియేట్స్ సంస్థ ఇచ్చిన నివేదికను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ ప్రతిపాదిత నాలుగు కారిడార్లలో ఐటీ కారిడార్ పరిధిలోని మూడింటికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

రాయదుర్గం – కూకట్‌పల్లి కారిడార్
హైటెక్‌సిటీ – రాయదుర్గం నాలెడ్జి సిటీ కారిడార్
కొండాపూర్ – ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కారిడార్

ఈ మూడు మార్గాల్లో ప్రయాణించే వారికి ప్రయోజనం చేకూరేలా, ప్రతి కారిడార్‌కు మూడు వేర్వేరు ప్రత్యామ్నాయాలను సూచించాలని ఏజెన్సీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాల్గో కారిడార్‌ను అసెంబ్లీ, లక్డీకాపూల్, సచివాలయం, ట్యాంక్‌బండ్ ప్రాంతాలను కలుపుతూ రూపొందించారు. అయితే, ఈ మార్గంలో కొన్ని సాంకేతిక సవాళ్లు ఉన్నందున, దీనిని రాణిగంజ్ వరకు పొడిగించే సాధ్యాసాధ్యాలపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. పీఆర్‌టీఎస్ (పాడ్ ట్యాక్సీ) నిర్మాణానికి కిలోమీటరుకు సుమారు రూ.120 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టులో రెవెన్యూ కంటే ప్రయాణికుల భద్రత, సేఫ్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. పాతబస్తీతో సహా నగరంలోని నాలుగు మెట్రోరైలు కారిడార్ల కోసం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైలు అధికారులు జనరల్ కన్సల్టెన్సీ టెండరు గడువు మరోసారి పొడిగించారు. ముందు అక్టోబరు 8 వరకు ఉన్న గడువు ముగిసేనాటికి తగిన స్పందన రాకపోవడంతో, ఈ గడువును ఈ నెల 22వ తేదీకి పొడిగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ పీఆర్‌టీ వ్యవస్థ, మెట్రో విస్తరణ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే, భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ప్రజలు భావిస్తున్నారు.

## ఎల్‌నినోతో ఆహార కొరత ముప్పు!

-మొదటిపేజీ తరువాయి

జరుపుకుంటారు.

### ఆహార వృథాను అరికట్టాలి

రైతుల కఠోర శ్రమతో పండిన ఆహార ధాన్యాలు రకరకాలుగా వృథా అవుతున్నాయి. ఒకవైపు టన్నుల కొద్దీ ఆహారం వృథా అవుతుంటే నల్గొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ, భువనగిరి వంటి ప్రధాన పట్టణాల్లో ఎంతో మంది పేదలు, అవసరంలో ఉన్న వారు కనీస భోజనం దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో ప్రతి వ్యక్తి సగటున ఏడాదికి 55 కిలోల ఆహారాన్ని వృథా చేస్తున్నారు. సామాజిక కార్యక్రమాలు, వేడుకలు, హోటళ్లలో జరిగే ఆహార వృథాను అరికట్టగలిగితే, ఆకలి చావులను సగానికి పైగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో ఆహార వృథా చాలా ఎక్కువగా ఉంది. ఐదు ఏళ్లలోపు పిల్లల మరణాలకు పోషకాహార లోపమే కారణమని ఐసీఎంఆర్ హెచ్చరించింది.

### అప్రమత్తంగా ఉండండి

ఎల్‌నినో ప్రభావం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని పెద్దపూర రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్? సోమ పవన్ కుమార్ పేర్కొన్నారు. 'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఆహార ధాన్యాలు, ఇతర ఆహార పదార్థాల వృథాను పూర్తిగా అరికట్టాలి. అందుబాటులో ఉన్న ఆహార ధాన్యాలను సురక్షితమైన పద్ధతుల్లో నిల్వ చేసుకోవడం మంచిది. ముఖ్యంగా ప్రస్తుతం వరి సాగు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో బియ్యాన్ని భద్రపరుచుకోవడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే ఆహార కొరతను అధిగమించవచ్చు' అని సూచించారు.

### వర్షపాత వివరాలు

రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే వర్షపాతం తక్కువగా ఉంది. ఈ గురువారం వరకు చూసుకుంటే నల్గొండలో 326.6 మిల్లీ మీటర్లు కురిసింది. ఇంకా కురవాల్సింది 553.3 మిల్లీమీటర్లు. మొత్తం వర్షపాత లోటు 41 శాతం ఉంది. సూర్యాపేటలో 439.1 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఇంకా 627.4 మిల్లీమీటర్లు కురవాల్సి ఉంది. ఇక్కడ లోటు వర్షపాతం 30 శాతం ఉంది. ఇక యాదాద్రి భువనగిరి జిల్లాలో చూసుకుంటే కురవాల్సిన వర్షం 591.0 మిల్లీమీటర్లు. ప్రస్తుతం కురిసింది 414.5 మిల్లీమీటర్లు. ఇక్కడ 30 శాతం లోటు వర్షపాతం ఉంది.

## అన్ని విధాలుగా సహకారం

-మొదటిపేజీ తరువాయి

ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

### అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం

రాష్ట్రంలో కార్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరిన సీఎం ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు దేశంలో మిగతా ప్రాంతాలతో పోలిస్తే అన్నివిధాలుగా అనుకూలమైన ప్రాంతమని హ్యుందాయ్ బృందానికి రేవంత్‌రెడ్డి వివరించారు. ఫ్యూర్ ప్రాంతంలో మ్యానుఫ్యాక్చర్ రంగం అభివృద్ధిని సర్కార్ ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని చెప్పారు.

### తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం

డిసెంబరులో ఫ్యూచర్ సిటీలో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని హ్యుందాయ్ బృందాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. తెలంగాణను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నిలిపేందుకు, గ్లోబల్ సిటీగా హైదరాబాద్?ను తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న పలు రకాల చర్యలను ముఖ్యమంత్రి హ్యుందాయ్ ఇండియా ఎండీ చాంగ్యో చోకు వివరించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ అడ్వాన్స్‌డ్ ఇంజినీరింగ్ కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ విజన్‌లో భాగస్వామ్యం అవుతామని హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఎండీ సీఎం రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు.

## రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలను ఆయన "తాటాకు చప్పుళ్లు"గా అభివర్ణించారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, దేశంలో అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలదోయాలని విపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది" అంటూ కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది ప్రజాతీర్పును అవమానించడమేనని పేర్కొన్నారు. "ప్రధానిగా నరేంద్ర మోదీ 2029 వరకు కొనసాగాలని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అయితే, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ప్రభుత్వాలను మార్చినట్లుగా ఇక్కడ కూడా చేయాలని ప్రతిపక్షాలు దింపుడుకల్లం ఆశలతో ఉన్నాయి. వారి ఆశలు ఎప్పటికీ నెరవేరవు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు. ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసే తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదని, తమ ప్రభుత్వం అత్యంత స్థిరంగా ఉందని, పూర్తికాలం కొనసాగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఎన్‌హెచ్-65 ఆరు లైన్ల విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్.

**హైదరాబాద్ :** హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్?65) విస్తరణకు రంగం సిద్ధమైంది. ఏపీ, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, సరుకు రవాణా వాహనాలకు ఈ జాతీయ రహదారి అత్యంత కీలకం. అయితే, ఈ రహదారిపై రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. దీంతో నిత్యం ట్రాఫిక్ జామ్ ల కారణంగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పండుగుల సమయాల్లో హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి చౌటుప్పల్, నల్గొండ, సూర్యాపేట మీదుగా ఆంధ్రప్రదేశ్ వెళ్లే మార్గంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. అంతేకాక ఈ రహదారిపై వాహనాల రాకపోకల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రమాదాలుసైతం చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారిని ఆరులైన్లుగా విస్తరించేందుకు అనుమతి లభించింది. అయితే, రహదారి విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్ అయింది. హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉంది. దీనిని ఆరు లైన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. అయితే, ఈ విస్తరణ పనులు 2027 జనవరి నుంచి ప్రారంభించనున్నట్లు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో సోమవారం ఎన్‌హెచ్ఏఐ ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమై విస్తరణ పనులు, రహదారి భద్రతపై చర్చించారు. రహదారి విస్తరణలో ఆరు ప్రధాన వరుసలతో పాటు సర్వీసు రోడ్లు, జంక్షన్ల మెరుగుదల, సురక్షితంగా రోడ్డు దాటేందుకు అండర్‌పాస్‌లు, అవసరమైన చోట నియంత్రిత ప్రవేశ సదుపాయాలు కీలకంగా మారనున్నాయి. ఇవి పూర్తయితే హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే ప్రయాణికులతోపాటు సరకు రవాణా రంగానికి కూడా ప్రయోజనం కలగనుంది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512